సమగ్ర సమాచార పత్రిక
# ముద్ర
www.mudranews.in
హైదరాబాద్
గురువారం, 03.09.2026
www.mudranews.in | @mudranews
సంపుటి:13 సంచిక: 304
పేజీలు: 08 వెల: రూ. 5

## అవినీతి, అరాచకం
### కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై బీఆర్ఎస్ ఛార్జ్‌షీట్
02

- ఈ శతాబ్దపు అతిపెద్ద మోసం కాంగ్రెస్ మేనిఫెస్టో
- మేనిఫెస్టో అమల్లో విఫలం
- రైతులు, నిరుద్యోగులు, పేదలకు అన్యాయం
- అభివృద్ధి పనులు చేపట్టకుండానే ₹4.50 లక్షల కోట్ల అప్పు
- రైతుబంధు నిలిచి.. రాహుల్ బంధు వచ్చింది.




## మరో మూడు 3 నెలల బియ్యం
### సెప్టెంబర్ 5 వరకు ఛాన్స్



- రేషన్ తీసుకోని వారికి ఉపశమనం
- లబ్ధిదారులకు బిగ్ రిలీఫ్
- ఇక క్యూలో నిలబడాల్సిన పనిలేదు..
- మొబైల్‌తోనే రేషన్ ఇ-కేవైసీ

02

## చైనా బీఆర్ఐకి భారత్ దూరం
### సార్వభౌమత్వమే ప్రథమ ప్రాధాన్యం



- ఎస్సీవో సదస్సులో భారత ప్రధాని మోదీ
- షాక్ లో చైనా అధ్యక్షుడు

02

## పనులు వేగంగా పూర్తి చేయండి
### ఎయిర్ పోర్టుల పనులపై కేంద్రమంత్రికి సీఎంవినతి



- చాపర్ల ద్వారా హెలీ టూరిజం అభివృద్ధి చేయాలి
- హుస్సేన్ సాగర్‌లో సీ-ప్లేన్ ల్యాండింగ్ ఏర్పాటు చేయాలి

02

# కేసీఆర్ మౌన వ్యూహం!
## రేవంత్ దూకుడుకు సైలెన్స్ మంత్రం
### సరైన టైమ్‌లో కేసీఆర్ గ్రాండ్ రీఎంట్రీకి ప్లాన్

- డైవర్షన్ పాలిటిక్స్ వర్సెస్ తెలంగాణ మోడల్ సెంటిమెంట్!
- కేసీఆర్‌పై విమర్శలకు బీఆర్ఎస్ కౌంటర్ ప్లాన్!
- తెలంగాణ ఆత్మగౌరవమే కేసీఆర్ అస్త్రం!
- రేవంత్ 1000 రోజుల సవాల్‌కు కేసీఆర్ రెడీ!
- అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్‌కు షాక్ ఇవ్వనున్న కేసీఆర్?
- కేసీఆర్ రాజీనామా డిమాండ్‌కు బీఆర్ఎస్ కౌంటర్!
- కాంగ్రెస్ నారేటివ్‌ను మార్చేలా గులాబీ వ్యూహం!
- రేవంత్ ఆటకు కేసీఆర్ మార్క్ మైండ్ గేమ్!



**ముద్ర డెస్క్ :**
తెలంగాణ రాజకీయాల్లో మరోసారి మాటల యుద్ధం వేడెక్కుతోంది. ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న విమర్శలు.. బీఆర్ఎస్‌లో కొత్త రాజకీయ వ్యూహాలకు తెరతీస్తున్నాయి. పని చేయని ప్రతిపక్ష నేతగా కేసీఆర్‌పై విమర్శలు గుప్పిస్తున్న రేవంత్.. ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఊరూ వాడ నిరసనలకు కాంగ్రెస్ శ్రేణులను సిద్ధం చేస్తున్నారు. ఈ పరిణామాలను బీఆర్ఎస్ మాత్రం రేవంత్ రెడ్డి 'డైవర్షన్ పాలిటిక్స్'లో భాగంగానే చూస్తోంది.
కేసీఆర్‌ను ఫామ్‌హౌస్‌కే పరిమితమైన నేతగా చిత్రీకరించే ప్రయత్నం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ఎదుర్కొంటున్న అసలు సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లిస్తున్నారని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. ఆరు గ్యారెంటీలు, రైతుబంధు, రుణమాఫీ, హైడ్రా కూల్చివేతలు, మూసీ రీజూవినేషన్ వంటి అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీసే బదులు కేసీఆర్ వ్యక్తిగత అంశాన్ని తెరపైకి తీసుకురావడం వెనుక రాజకీయ వ్యూహం ఉందని హరీశ్ రావు సహా బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారు.

**కేసీఆర్ ముందు ఐదు అంచెల వ్యూహం?**
రేవంత్ రెడ్డి సృష్టిస్తున్న 'పనిచేయని ప్రతిపక్ష నేత' నెగెటివ్ నారేటివ్‌ను తిప్పికొట్టేందుకు కేసీఆర్ వ్యూహాత్మకంగా అడుగులు వేయనున్నారనే చర్చ బీఆర్ఎస్ వర్గాల్లో సాగుతోంది. ఇందులో ప్రధానంగా తెలంగాణ ఆత్మగౌరవం, సమయానుకూల రీ-ఎంట్రీ, అసెంబ్లీ వేదికగా ఎదురుదాడి, పార్టీ నేతల ద్వారా కౌంటర్ అటాక్, క్షేత్రస్థాయిలో క్యాడర్ మొబిలైజేషన్ కీలకంగా మారనున్నాయి.

**'తెలంగాణ ఆత్మగౌరవం' కార్డే మొదటి అస్త్రం**
కేసీఆర్‌కు ఇప్పటికీ తెలంగాణ ఉద్యమం, రాష్ట్ర సాధనతో ఉన్న అనుబంధం బీఆర్ఎస్‌కు ప్రధాన రాజకీయ మూలధనం. ఇదే అంశాన్ని మరోసారి ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆ పార్టీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. పదేళ్ల పాటు తెలంగాణను పాలించిన తనను.. కేవలం కొన్ని రోజుల పాటు సభలకు హాజరు కాలేదన్న కారణంతో రేవంత్ రెడ్డి అవమానిస్తున్నారనే భావనను ప్రజల్లోకి తీసుకెళ్లే అవకాశం ఉంది. 'ఇది కేసీఆర్‌పై విమర్శ కాదు.. తెలంగాణ సాధకుడిపై దాడి' అనే నారేటివ్‌ను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా కాంగ్రెస్ విమర్శలకు చెక్ పెట్టాలని బీఆర్ఎస్ వ్యూహరచన చేస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. మిగతా 02లో



## రేవంత్‌తో అమీ తుమీ
### ఢిల్లీలో తేల్చేసిన సురేఖ
### హైకమాండ్‌కు సురేఖ ఫిర్యాదు

- బీసీ కార్డుతో సురేఖ కొత్త అస్త్రం
- వేటు వేస్తే.. సురేఖ నెక్స్ట్ స్టెప్ ఇదే!
- హైకమాండ్ నిర్ణయంపై సురేఖ కీలక వ్యాఖ్యలు
- వేటు పడితే ఇక తిరుగుబాటే

**ముద్ర, ఢిల్లీ :**
ఢిల్లీ వేదికగా కొండా సురేఖ వ్యవహారం కొత్త మలుపు తీసుకుంది. తన పైన హైకమాండ్ చర్యలకు సిద్ధం అవుతున్న వేళ కొండా సురేఖ నేరుగా సీఎం రేవంత్ తో అమీ తుమీకి సిద్ధం అయ్యారు. తన పైన చర్యలు తీసుకునే ముందే రేవంత్ పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. పార్టీ చీఫ్ ఖార్గేతో భేటీ అయిన కొండా ఆ తరువాత ఈ వ్యాఖ్యలు చేసారు. బీసీ కార్డు తెర మీదకు తీసుకొచ్చారు. తన పైన వేటు వేస్తే ఆ వెంటనే తీసుకోవాల్సిన నిర్ణయాలతోనూ సురేఖ సిద్ధం అయినట్లు తెలుస్తోంది. కొండా సురేఖ ఢిల్లీ కేంద్రంగా మరో సంచలనానికి కారణమయ్యారు. సీఎం రేవంత్ తో పాటుగా కేబినెట్ మంత్రులను టార్గెట్ చేసారు. తాను తప్పు చేయలేదని.. తన కుమార్తె చేసిన వ్యాఖ్యలను తాను బాధ్యత ఎలా వహిస్తానని ప్రశ్నిస్తున్నారు. తనకు అసలు నోటీసులు ఇవ్వటమే తప్పు అని తేల్చి చెప్పారు. రాహుల్ పదే పదే మహిళలు స్వతంత్రంగా బతకాలని చెబుతూ ఉంటారని.. ఇప్పుడు చర్యలు ఎలా తీసుకుంటారని ప్రశ్నిస్తున్నారు. బీసీ అయిన తన పైనే చర్యలు ఉంటాయా.. రేవంత్ పైన వ్యాఖ్యలు చేస్తన్న ఇతర వర్గాలకు చెందిన వారి పైన ఉండవా అంటూ ప్రశ్నించారు. తానే పదేళ్లు సీఎంగా ఉంటానని రేవంత్ ఎలా చెబుతారని సురేఖ నిలదీసారు. పరకాల సీటు రేవంత్ ఎలా ప్రకటిస్తారని.. ఇది క్రమశిక్షణా రాహిత్యం కింద కు రాదా అని అడుగుతున్నారు. ముఖ్యమంత్రిగా తానే ఉంటానని చెబుతున్న రేవంత్ పైన చర్యలు ఉండవా అంటూ ప్రశ్నిస్తున్నారు.
వేటు వేస్తే ఆ వెంటనే.. యాక్షన్ ప్లాన్ సిద్ధం తన బిడ్డ ను రెచ్చగొడితే స్పందించిందని .. ఇదే విషయాన్ని తాను రాహుల్, ప్రియాంక, కేసీ వేణుగోపాల్ కు లేఖ మిగతా 02లో

## నాపై కాదు.. ముందు రేవంత్ పై చర్యలు తీసుకోండి



### పదేళ్లు తానే సీఎం అని రేవంత్ ఎలా అంటారు

- ఢిల్లీలో కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు!
- ఢిల్లీలో పార్టీ అధిష్ఠానాన్ని కలిసిన కొండా సురేఖ
- పార్టీలో బీసీ నేతలను టార్గెట్ చేస్తున్నారని విమర్శ
- అధిష్ఠానం తనను రాజీనామా చేయాలని కోరలేదని వెల్లడి

02

## ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు
పోలవరం లెఫ్ట్ కెనాల్ నుంచి నీటి విడుదల..
### గోదారమ్మకు చంద్రబాబు సాష్టాంగ నమస్కారం
02



## నేను సీఎం అవుతా
### బ్రహ్మదేవుడు కూడా ఆపలేడు
మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ వ్యాఖ్యలు



- కాంగ్రెస్ ను కబ్జా చేసేందుకు కొందరి యత్నం
- నేను ఉండగా పార్టీని ఏం చేయలేరు
- ఎన్ని కుట్రలు పన్నినా భయపడబోను

02

# రికార్డుల తైలం..
## టాప్ రేటుతో ఆయిల్ పామ్!
### టన్నుకు రూ.24,050.. రైతులకు జాక్‌పాట్

- పామ్ గెలలకు దేశంలోనే టాప్ రేటు
- రికార్డు ధరతో రైతుల్లో పండగ వాతావరణం
- పెరిగిన దిగుబడులు భారీ లాభాలు





**ముద్ర ప్రతినిధి, ఖమ్మం:**
ఆయిల్ పామ్ రైతులకు ప్రస్తుతం పండగ వాతావరణం నెలకొంది. రాష్ట్రంలో ఆయిల్ పామ్ (పామ్‌ఆయిల్ గెలల) ధరలు ఎన్నడూ లేని విధంగా సరికొత్త రికార్డును సృష్టించాయి. దేశంలోనే అత్యధిక ధరగా రికార్డు సృష్టిస్తూ టన్ను గెలల ధర రూ.24,050కు చేరింది. జూలై నెలలో ఉన్న రూ. 23,488 ధరపై ఏకంగా రూ.500 పెరగడంతో రైతాంగం ఆనందోత్సాహాల్లో మునిగిపోయింది.
రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం 3,14,500 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరుగుతుండగా, అందులో 1,18,354 ఎకరాలు కాపునకు వచ్చి దిగుబడులు ఇస్తున్నాయి. ఈ ఏడాది ఇప్పటి వరకు రికార్డు స్థాయిలో 3,45,000 మెట్రిక్ టన్నుల గెలలను ప్రాసెసింగ్ చేయగా, గతేడాది ఇది 2,31,000 మెట్రిక్ టన్నులుగా మాత్రమే ఉండింది. ఒక్క ఆగస్టు నెల లోనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వారావుపేట, అప్పారావుపేటతో పాటు సిద్దిపేట జిల్లా నర్మెట ఫ్యాక్టరీల్లో అత్యధికంగా 73,700 మెట్రిక్ మిగతా 02లో

## ఇదీ AI ముద్ర



## నాటు గుడ్డు.. ఫారం గుడ్డు




నాటు, ఫారం గుడ్డు రెండింటిలోనూ ఒక్క గుడ్డుకు సుమారు 6 గ్రాముల నాణ్యమైన ప్రోటీన్ లభిస్తుంది.



# రేవంత్ తో అమీ తుమీ

(మొదటి పేజీ తరువాయి)
ద్వారా వివరించానని చెప్పుకొచ్చారు. కాగా.. ఇదే సమయంలో కొండా సురేఖ తనతో పాటుగా తన భర్త సామాజిక వర్గాలను ప్రస్తావిస్తూ బీసీ కార్డు తెర మీదకు తీసుకొచ్చారు. పార్టీ ఇంఛార్జ్ మీనాక్షీ నటరాజన్ కు పూర్తి వివరణ ఇచ్చానని వెల్లడించారు. రేవంత్ చేసే పనులు.. వ్యాఖ్యలు పార్టీ క్రమ శిక్షణా కిందకు రావా అంటూ ప్రశ్నిస్తున్నారు. అధిష్ఠానానికి చెప్పాల్సింది చెప్పానని.. వారు ఏ నిర్ణయం తీసుకుంటారో చూద్దామని వ్యాఖ్యానించారు. సురేఖ వ్యాఖ్యలతో హైకమాండ్ ఏ చర్యలు తీసుకున్నా.. తాను సిద్ధంగానే ఉన్నట్లుగా సురేఖ సంకేతాలు ఇచ్చారు. ఈ వ్యాఖ్యల తరువాత సురేఖ పైన వేటు ఖాయమనే ప్రచారం సాగుతోంది. అదే జరిగితే సురేఖ సైతం తన నిర్ణయంతో సిద్ధమైనట్లు తెలుస్తోంది. సంచలన నిర్ణయం వైపే సురేఖ కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. దీంతో.. ఇప్పుడు సురేఖ ప్రశ్నల వేళ.. హైకమాండ్ వేచి చూసే ధోరణి తో ఉంటుందా.. చర్య తీసుకుంటారా అనేది ఆసక్తి కరంగా మారుతోంది.

## నాపై కాదు.. రేవంత్ పై చర్యలు తీసుకోండి

**ముద్ర, ఢిల్లీ :**
ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ మంత్రి కొండా సురేఖ.. సీఎం రేవంత్ లక్ష్యంగా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈరోజు కాంగ్రెస్ అధిష్ఠానాన్ని కలిసిన అనంతరం మీడియాతో మాట్లాడిన ఆమె... తనపై క్రమశిక్షణా చర్యలు తీసుకునే ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని పార్టీ పెద్దలను డిమాండ్ చేశారు. తన కుమార్తె చేసిన వ్యాఖ్యలకు తనను బాధ్యురాలిగా చేస్తూ చర్యలు తీసుకోవాలనుకోవడం సరికాదని సురేఖ స్పష్టం చేశారు. మహిళలు స్వతంత్రంగా జీవించాలని రాహుల్ గాంధీ ఎప్పుడూ చెబుతుంటారని అన్నారు. తన కుమార్తెను తీవ్రంగా రెచ్చగొట్టడం వల్లే ఆమె ఆ వ్యాఖ్యలు చేయాల్సి వచ్చిందని చెప్పారు. పార్టీలో బీసీలకు ఒక న్యాయం.. రెడ్డి సామాజిక వర్గాలకు మరో న్యాయమా? అని ప్రశ్నించారు. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నేతలు ఎంతోమంది అనుచిత వ్యాఖ్యలు చేసినా చర్యలు తీసుకోలేదని, కేవలం బీసీలనే టార్గెట్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. పదేళ్లు తానే సీఎంగా ఉంటానని రేవంత్ సొంతంగా చెప్పుకోవడం ఎంతవరకు సమంజసం? అని సురేఖ ప్రశ్నించారు. రాష్ట్ర కేబినెట్‌లోని పలువురు మంత్రులపై అనేక ఆరోపణలు ఉన్నాయని.. రేవంత్ పాలనపై మంత్రులు, సీనియర్ నేతల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని వ్యాఖ్యానించారు. ఇప్పటి వరకు తనను రాజీనామా చేయమని అధిష్ఠానం కోరలేదని, జరిగిన పరిణామాలన్నింటినీ రాతపూర్వకంగా హైకమాండ్ కు నివేదించినట్లు తెలిపారు.

## ఉత్తరాంధ్రకు
# గోదావరి జలాలు



**ముద్ర, అమరావతి :**
ఉత్తరాంధ్ర వాసుల సుదీర్ఘకాల స్వప్నాన్ని సాకారం చేసింది ఏపీ ప్రభుత్వం. పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లి జిల్లాకు సీఎం చంద్రబాబు నాయుడు బుధవారం గోదావరి నీటిని విడుదల చేశారు. కాలువలో 111వ కిలోమీటర్ వరకు ముందుగానే నీటిని తరలించి నిల్వ ఉంచగా, పాయకరావుపేట రెగ్యులేటర్‌ను మంత్రి నిమ్మల రామానాయుడు రైతులతో కలిసి స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. అనంతరం అక్కడే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుష్కర జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, జలహారతి సమర్పించారు. జలహారతి అనంతరం గోదావరి జలాలకు సాష్టాంగ నమస్కారం చేసి చల్లగా చూడాలని ప్రార్థించారు.
పోలవరం ప్రాజెక్టు ప్రధాన జలాశయ నిర్మాణాన్ని 2027 జూన్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వం, అంతకంటే ముందే ఎత్తిపోతల పథకాల ద్వారా ఉత్తరాంధ్ర ప్రాంతానికి నీటిని తరలించే ప్రక్రియను చేపట్టింది. 2004 నుంచి ఈ కాలువ నిర్మాణానికి మొత్తం రూ. 4,038 కోట్లు వెచ్చించగా, ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ల వ్యవధిలోనే రూ. 1,710.08 కోట్లను ఖర్చు చేసి పనులు వేగవంతం చేసింది. కొండలు, కోనలు, రహదారులు మరియు రైల్వే ట్రాక్‌ల వంటి కఠినమైన భౌగోళిక సవాళ్లను అధిగమించి నీటిని మళ్లించడంలో ఇంజినీరింగ్ నైపుణ్యం, కార్మికుల కృషి కీలక పాత్ర పోషించాయి.
పోలవరం జిల్లా దేవీపట్నం మండలం నేలకోట వద్ద ప్రారంభమయ్యే ఈ ఎడమ కాలువ విశాఖపట్నం వరకు 213.409 కిలోమీటర్ల పొడవున ఉంది. ప్రధాన డ్యామ్ పూర్తికాకపోయినప్పటికీ, గతంలో నిర్మించిన పుష్కర, పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకాల ద్వారా గోదావరి వరద నీటిని ఎడమ కాలువలోకి తరలిస్తున్నారు. గోదావరికి వరద ఉన్న సమయంలో పుష్కర పథకం నుంచి 1,400 క్యూసెక్కులు, పురుషోత్తపట్నం నుంచి 3,500 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోసే అవకాశం ఉంది. అందులో కొంత భాగాన్ని ప్రస్తుతం అనకాపల్లి జిల్లా అవసరాలకు ప్రభుత్వం మళ్లిస్తోంది.
తుని సమీపంలో పోలవరం ఎడమ కాలువ అక్విడెక్టు వద్ద పవిత్ర గోదావరి జలాలకు జలహారతి ఇచ్చి నీటిని విడుదల చేయడం ఉత్తరాంధ్ర అభివృద్ధిలో ఒక చారిత్రాత్మక ఘట్టంగా చెప్పవచ్చు. పురుషోత్తపట్నం పంప్‌హౌస్ నుంచి ఎత్తిపోసిన నీటిని ఉత్తరాంధ్రకు తరలిస్తున్నారు. మొదటి దశలో అనకాపల్లి, విశాఖ దిశగా మళ్లించడం ద్వారా దశాబ్దాల నీటి ఎద్దడికి శాశ్వత పరిష్కారం లభించనుంది.
ఈ ప్రాజెక్టు ద్వారా తొలిదశలోనే అనకాపల్లి జిల్లాలోని 110 చెరువులను నింపడంతో పాటు 1.48 లక్షల ఎకరాలకు నేరుగా సాగునీరు అందిస్తారు. ఏలేరు ఆయకట్టు స్థిరీకరణతో కలిపి మొత్తంగా 2.87 లక్షల ఎకరాలకు నీటి భరోసా లభిస్తుండగా, 143 గ్రామాల్లోని 4.23 లక్షల మందికి తాగునీటి సమస్య తీరనుంది. భవిష్యత్తులో ఈ నీటిని విశాఖలోని మేఘాద్రిగెడ్డ, అక్కడి నుంచి విజయనగరం జిల్లా గడిగెడ్డ వరకు మళ్లించడం ద్వారా ఉత్తరాంధ్ర పారిశ్రామిక రంగానికి, తాగునీటి సమస్యలకు పరిష్కారం లభించినట్లే.

# ఎయిర్ పోర్టులను వేగంగా పూర్తి చేయాలి

**ముద్ర, న్యూఢిల్లీ:**
తెలంగాణలోని ఆదిలాబాద్, మామునూరు (వరంగల్) విమానాశ్రయాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడును కోరారు. ఢిల్లీలోని రాజీవ్ గాంధీ భవన్‌లో కేంద్ర మంత్రితో సీఎం సమావేశమై రాష్ట్ర విమానయాన రంగ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.
మామునూరు విమానాశ్రయానికి అవసరమైన భూసేకరణను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పూర్తి చేసి కేంద్రానికి అప్పగించిందని సీఎం తెలిపారు. విమానాశ్రయ పనులకు సంబంధించిన టెండర్లను త్వరగా పిలిచి నిర్మాణాన్ని ప్రారంభించాలని కోరారు. దీనిపై స్పందించిన కేంద్ర మంత్రి.. రెండు వారాల్లో టెండర్లు పిలిచి, డిసెంబర్ నాటికి ప్రక్రియను పూర్తి చేసి అదే నెలలో పనులకు శంకుస్థాపన చేస్తామని వెల్లడించారు.



ఆదిలాబాద్ విమానాశ్రయంలో ప్రయాణికులు, సరకు రవాణాకు అనువైన టెర్మినల్‌తో పాటు ఎంఆర్‌వో (మెయింటెనెన్స్, రిపేర్స్, ఓవర్‌హాలింగ్) సదుపాయాలను ఏర్పాటు చేయాలని సీఎం కోరారు. రన్‌వే తుది నిర్ణయానికి రక్షణ, పౌర విమానయాన శాఖల అధికారులు సంయుక్తంగా సమావేశమై నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.
తెలంగాణలో హెలీ టూరిజాన్ని అభివృద్ధి చేసేందుకు కేంద్రం సహకరించాలని రేవంత్ రెడ్డి కోరారు. హెలీ టూరిజం ద్వారా రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను మరింతగా అభివృద్ధి చేసే అవకాశం ఉందని తెలిపారు. ఇదే సమయంలో హైదరాబాద్ హుస్సేన్ సాగర్‌లో సీ-ప్లేన్ ల్యాండింగ్ అవకాశాలపై అధ్యయనం చేస్తున్న అధికారులు.. దీనికి సంబంధించిన నివేదికను రెండు వారాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, సురేశ్ షెట్కార్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రొటోకాల్) హర్కార వేణుగోపాలరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీఎం సెక్రటరీ మాణిక్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రికార్డుల 'తైలం'..

(మొదటి పేజీ తరువాయి)
టన్నుల గెలలను ప్రాసెస్ చేశారు. కేవలం గెలల ధరే కాకుండా, ప్రాసెసింగ్ సమ యంలో వ్యర్థాల నుంచి వచ్చే 'ఎంఈఈ పౌడర్' కూడా టన్నుకు రూ.15,800 గరిష్ఠ ధర పలకడం గమనార్హం.
తోటల నిర్వహణలో రైతులు పాటించిన నాణ్యమైన యాజమాన్య పద్ధతులు, ఫ్యాక్టరీలలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం వల్లే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయి. ముఖ్యంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిరంతరం సమీక్షిస్తూ, కేంద్రంతో సంప్రదింపులు జరుపుతూ రైతులకు మద్దతు ధర, ప్రోత్సాహకాలు అందేలా చొరవ చూపడమే ఈ విజయం వెనుక ఉందనే భావన వ్యక్తమవుతోంది. రాష్ట్రంలో పది లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ తోటలను విస్తరించాలన్న ప్రభుత్వ లక్ష్యానికి ఈ రికార్డు ధరల పెరుగుదల మరింత ఊతాన్నిస్తోంది.

# చైనా బీఆర్ఐకి భారత్ దూరం

**ముద్ర న్యూస్, టియాంజిన్:**
చైనా ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ (బీఆర్ఐ) విషయంలో భారత్ తన వైఖరిని మరోసారి స్పష్టం చేసింది. ప్రాంతీయ అనుసంధాన ప్రాజెక్టులు ఏ దేశ సార్వభౌమత్వానికి, ప్రాదేశిక సమగ్రతకు భంగం కలిగించేలా ఉండకూడదని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఎస్సీవో సదస్సులో ప్రసంగించిన ప్రధాని మోదీ.. అంతర్జాతీయ నిబంధనలు, పారదర్శకత, పరస్పర విశ్వాసం ఆధారంగా కొనసాగే కనెక్టివిటీ ప్రాజెక్టులకే భారత్ మద్దతు ఇస్తుందని పేర్కొన్నారు. ఒక దేశ అభివృద్ధి పేరుతో మరో దేశ సార్వభౌమత్వాన్ని లేదా ప్రాదేశిక సమగ్రతను దెబ్బతీసే ప్రాజెక్టులను భారత్ అంగీకరించబోదనే సంకేతాన్ని ఆయన ఇచ్చారు.



చైనాకు చెందిన బీఆర్ఐలో భాగమైన చైనా–పాకిస్థాన్ ఎకనామిక్ కారిడార్ (CPEC) పాక్ ఆక్రమిత కశ్మీర్ గుండా సాగుతుండటం తో భారత్ మొదటి నుంచీ ఈ ప్రాజెక్టును వ్యతిరేకిస్తోంది. ఈ నేప థ్యంలో ఎస్సీవో వేదికగా మోదీ చేసిన వ్యాఖ్యలు చైనా బీఆర్ఐపై భా రత్ వైఖరిలో ఎలాంటి మార్పు లేదనే విషయాన్ని మరోసారి స్పష్టం చేశాయి. 'ప్రతి దేశ సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతను గౌరవిం చే కనెక్టివిటీ కార్యక్రమాలకే భారత్ మద్దతు ఇస్తుంది. అంతర్జాతీయ నిబంధనలు, పారదర్శకత, పరస్పర విశ్వాసం ఆధారంగా ప్రాజెక్టులు అమలు కావాలి' అని మోదీ పేర్కొన్నారు.

# కేసీఆర్ మౌన వ్యూహం!

(మొదటి పేజీ తరువాయి)
**వేడి తగ్గాకే కేసీఆర్ గ్రాండ్ రీ-ఎంట్రీ?**
రేవంత్ రెడ్డి సవాలు చేశారనే కారణంతో వెంటనే కేసీఆర్ రోడ్డెక్కితే.. అది ముఖ్యమంత్రికి రాజకీయంగా పైచేయి ఇచ్చినట్టవుతుందని బీఆర్ఎస్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే నిరసనల వేడి కొంత తగ్గిన తర్వాత, అనుకూల రాజకీయ వాతావరణాన్ని ఎంచుకుని కేసీఆర్ భారీ బహిరంగ సభతో రీ–ఎంట్రీ ఇవ్వాలనే ఆలోచనలో ఉన్నారనే చర్చ జరుగుతోంది. ఈసారి పర్యటనలు కేవలం రాజకీయ సభలకే పరిమితం కాకుండా.. రైతులు, చేతివృత్తుల వారు, నిరుద్యోగులు, వివిధ వర్గాల సమస్యలను కేంద్రంగా చేసుకునే అవకాశం ఉందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. తద్వారా 'పదవుల కోసం కాదు.. ప్రజల కోసం బయటకు వచ్చిన కేసీఆర్' అనే ఇమేజ్ నిర్మించడమే లక్ష్యం.

**సెప్టెంబర్ అసెంబ్లీ..**
**కేసీఆర్‌కు కీలక వేదిక!**
కేసీఆర్ వ్యూహంలో అసెంబ్లీ సమావేశాలు మరో కీలక అస్త్రంగా మారనున్నాయి. సెప్టెంబరులో జరిగే శాసనసభ సమావేశాలకు హాజరై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నేరుగా నిలదీయడం ద్వారా రేవంత్ విమర్శలకు సమాధానం చెప్పాలని బీఆర్ఎస్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి విసిరిన '1000 రోజుల పాలన' సవాలును కేసీఆర్ సభా వేదికగా స్వీకరించి.. ప్రభుత్వం ఇచ్చిన హామీలు, వాటి అమలు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై గణాంకాలతో ఎదురుదాడి చేస్తే రాజకీయ సమీకరణాలు మారుతాయని బీఆర్ఎస్ అంచనా వేస్తోంది. అదే జరిగితే ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రచారం చేస్తున్న 'కేసీఆర్ పనిచేయడం లేదు' అనే నారేటివ్‌కు అసెంబ్లీ వేదికపైనే కౌంటర్ ఇవ్వొచ్చన్నది గులాబీ పార్టీ వ్యూహంగా కనిపిస్తోంది.

**రేవంత్‌పై కేటీఆర్, హరీశ్ రావుల ఎదురుదాడి**
ఇక కేసీఆర్ వ్యక్తిగతంగా రేవంత్ రెడ్డికి సమాధానం ఇవ్వకుండా.. కేటీఆర్, హరీశ్ రావు వంటి సీనియర్ నేతలను ముందుండి రాజకీయ ఎదురుదాడి చేయించడం కూడా వ్యూహంలో భాగమేనని తెలుస్తోంది. ఒకవైపు ప్రభుత్వ వైఫల్యాలపై విమర్శలు.. మరోవైపు క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులను కదిలించడం ద్వారా కాంగ్రెస్ చేపడుతున్న 'కేసీఆర్ రాజీనామా' ఆందోళనలకు బీఆర్ఎస్ కౌంటర్ ఇవ్వాలని చూస్తోంది.

**రేవంత్ 'అఫెన్సివ్'.. కేసీఆర్ 'సైలెన్స్'!**
మొత్తంగా చూస్తే తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం రెండు భిన్నమైన వ్యూహాలు కనిపిస్తున్నాయి. రేవంత్ రెడ్డి దూకుడుతో కూడిన పొలిటికల్ అఫెన్సివ్‌కు దిగుతుంటే.. కేసీఆర్ తన మార్క్ స్ట్రాటజిక్ సైలెన్స్‌ను కొనసాగిస్తున్నారు. ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతుందని భావించే వరకు వేచి చూసి.. సరైన సమయంలో ప్రజాక్షేత్రంలోకి అడుగుపెట్టి రాజకీయంగా బలమైన దెబ్బ కొట్టాలన్నది కేసీఆర్ వ్యూహంగా కనిపిస్తోంది. అయితే ఈ వ్యూహం ఎంతవరకు ఫలిస్తుంది? కేసీఆర్ మౌనం బీఆర్ఎస్‌కు రాజకీయ బలంగా మారుతుందా? లేక రేవంత్ రెడ్డి చేస్తున్న దూకుడు విమర్శలే ప్రజల్లో బలమైన నారేటివ్‌గా మారతాయా? తెలంగాణ రాజకీయాల్లో రాబోయే అసెంబ్లీ సమావేశాలు, కేసీఆర్ రీ–ఎంట్రీ ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పనున్నాయి.

# నేను సీఎం అవుతా..

**ముద్ర, మునుగోడు:**
కాంగ్రెస్ రాజకీయాల్లో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి దుమారం రేపే వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్తులో తాను కచ్చితంగా ముఖ్యమంత్రిని అవుతానని, సమయం వచ్చినప్పుడు తనను సీఎం కాకుండా ఆపడం ఆ బ్రహ్మదేవుడి వల్ల కూడా కాదని స్పష్టం చేశారు. తెలంగాణలో మళ్లీ రాబోయేది దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి యుగమేనని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ వ్యాప్తంగా వైఎస్సార్‌కు లక్షలాది మంది అభిమానులు ఉన్నారని, ఆయన స్ఫూర్తితోనే తాను రాజకీయాల్లోకి వచ్చానని, ఆయన ఆశయ సాధన కోసమే నిరంతరం పనిచేస్తానని ప్రకటించారు.



వైఎస్సార్‌తో తమకున్న అనుబంధాన్ని ఎవరూ తుడిచిపెట్టలేరని రాజగోపాల్ రెడ్డి తేల్చి చెప్పారు. ఎవరెన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినప్పటికీ తాము వైఎస్సార్ అసలైన శిష్యులమని, ఆయన్ను ఎప్పటికీ మరువబోమని స్పష్టం చేశారు. ఇతర పార్టీల నుంచి వచ్చి కాంగ్రెస్‌ను కబ్జా చేయాలని కొందరు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. అలా పార్టీని గుప్పిట్లోకి తీసుకోవాలని చూస్తే చూస్తూ ఊరుకోవడానికి ఇక్కడ రాజగోపాల్ రెడ్డి సిద్ధంగా లేరని హెచ్చరికలు జారీ చేశారు.
పార్టీని నమ్ముకుని ఏళ్ల తరబడి జెండాలు మోసిన ఒరిజినల్ కాంగ్రెస్ కార్యకర్తలకు ఎలాంటి అన్యాయం జరగనివ్వబోనని రాజగోపాల్ రెడ్డి భరోసా ఇచ్చారు. పాత తరం నేతలు, విధేయులైన కేడర్ ప్రయోజనాలే తనకు ముఖ్యమని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకురావడమే కాకుండా, పేదల సంక్షేమానికి పెద్దపీట వేసిన వైఎస్సార్ సంక్షేమ రాజ్యాన్ని తెలంగాణ గడ్డపై తిరిగి పునఃప్రతిష్ఠించి తీరుతామని ఆయన చెప్పుకొచ్చారు.

# అవినీతి, అరాచకం

**ముద్ర హైదరాబాద్:**
తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 1,000 రోజుల పాలనను పూర్తి చేసుకున్న తరుణంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ విమర్శల దాడిని తీవ్రతరం చేసింది. ఇందులో భాగంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో పార్టీ నేతలు కాంగ్రెస్ పాలనపై ఓ సమగ్ర ఛార్జ్‌షీట్‌ను విడుదల చేశారు. ఈ 1,000 రోజుల పాలన.. ప్రజలను వంచించడానికే పరిమితమైందన్నారు.
బీఆర్ఎస్ కేంద్ర కార్యాలయం తెలంగాణలో భవన్ లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రులు హరీష్ రావు, సబిత ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస యాదవ్ తదితరులు ఈ ఛార్జిషీట్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలు, 13 డిక్లరేషన్లు, ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ప్రజల ఆశలను ఆవిరి చేసిందని దుయ్యబట్టారు.రైతులు, వ్యవసాయ కూలీలు, మహిళలు, విద్యార్థులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతి అడుగులోనూ మోసం చేసిందని మండిపడ్డారు. క్షేత్రస్థాయిలో రైతాంగానికి జరిగిన అన్యాయాన్ని ఎండగట్టారు. రైతు భరోసా కింద ప్రతి ఏటా ఎకరాకు ఇస్తామన్న రూ.15,000 సాయాన్ని ఎగ్గొట్టారని, వ్యవసాయ కూలీలకు చెల్లించాల్సిన రూ.12,000 సాయాన్ని కూడా మాయం చేశారని ధ్వజమెత్తారు. రూ. రెండు లక్షల రుణమాఫీ ప్రక్రియ కూడా పూర్తిస్థాయిలో అమలు కాలేదని ఆరోపించారు.
నిరుద్యోగులకు ఇస్తామన్న రూ.4,000 నిరుద్యోగ భృతి, రెండు లక్షల ఉద్యోగాల భర్తీ హామీ కూడా నీటిమూటలుగానే మిగిలిపోయాయని కేటీఆర్ విమర్శించారు. ఈ 1000 రోజుల పాలనలో రాష్ట్రంలో విద్యా వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిందని, గురుకుల పాఠశాలలను మూసివేసేందుకు కుట్ర జరుగుతోందని అన్నారు. విద్యార్థులకు ఇస్తామన్న రూ. 5 లక్షల విద్యా భరోసా కార్డ్ ఊసే లేదని, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ. 12,000 కోట్లు దాటడంతో పేదలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. మహిళలకు ఇవ్వాల్సిన నెలకు రూ. 2,500 సాయం, కల్యాణలక్ష్మి కింద తులం బంగారం తదితర హామీలను కూడా ప్రభుత్వం విస్మరించిందని ఎత్తిచూపారు. కృష్ణా, గోదావరి నదీ జలాలపై తెలంగాణకు ఉన్న హక్కులను కాంగ్రెస్ ప్రభుత్వం చేతులారా ఏపీకి అప్పగించిందని హరీష్‌రావు అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దిగజార్చి, తెలంగాణను దాదాపు రూ. 4.5 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టేసిందని విమర్శించారు. ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయిస్తోన్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

# మరో 3 నెలలు బియ్యం

**ముద్ర, హైదరాబాద్:**
రేషన్ కార్డుపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యంగా పౌరసరఫరాల శాఖ భారీ ఊరటనిచ్చింది. గడువు తేదీలోగా ఒకేసారి 3 నెలలకు రేషన్ బియ్యం పొందలేని వారికి మరో ఛాన్స్.. ఆగస్టు 31తో ముగిసిన ఈ గడువును సెప్టెంబర్ 5వ తేదీ సాయంత్రం వరకు పొడిగించినట్లు తెలుస్తోంది. ముందుగా ఈ బియ్యం పంపిణీకి ఆగస్టు 31 చివరి తేదీ కాగా, వర్షాలు, పండుగల రద్దీ, లబ్ధిదారులు సొంతూళ్లకు వెళ్లడం వంటి కారణాలతో ఈ గడువును మరింత పెంచింది. ఈసారి విడతలో ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలకు సంబంధించిన బియ్యం ఒకేసారి తీసుకోవచ్చు. గత ఆగస్టులో 3 నెలల బియ్యం పంపిణీ ప్రారంభం కాగా రద్దీ, ఇతర కారణాలతో రేషన్ తీసుకోలేకపోయారు. అర్హులైన కుటుంబాలకు ఈ పొడిగింపు చాలా రిలీఫ్. ఎలాగో పెంచారు కదా అని ఆలస్యం చేయొద్దు.. రేషన్ కార్డుదారులు లాస్ట్ డేట్ వరకు వేచి ఉండొద్దు. మీకు దగ్గరలోని రేషన్ డీలర్ వద్దకు వెళ్లి సరుకులు తీసుకోవడం బెటర్.
రేషన్ కార్డు e-KYC ప్రాసెస్ కూడా ఇప్పుడు చాలా ఫాస్ట్ అవుతుంది. ఆధార్ ఆధారిత వెరిఫికేషన్ ద్వారా అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే బెనిఫిట్స్ అందేలా ఈ ప్రాసెస్ నడుస్తోంది. కానీ, ఇప్పటి వరకూ రేషన్ షాపులో e-POS మిషన్ ద్వారా ఫింగర్ ప్రింట్ కేవైసీ చేసుకునే వీలుంది. ఇకపై రద్దీ కారణంగా అక్కడ కేవైసీ పూర్తి చేయలేని వారికి మొబైల్ ఆధారిత ఫేస్ అథెంటికేషన్ అవకాశం ఉంటుంది.వార్తా ప్రసారం

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
గురువారం 3.09.2026
www.mudranews.in | @mudranews



## గుడ్డు రంగు కోడి జాతిపై ఆధారితం!

గుడ్డు పొట్టు రంగు దాని పోషక విలువలను నిర్ణయించదు. కోడి జన్యుపరమైన రకాన్ని బట్టి గుడ్డు రంగు మారుతుంది.



## వైఎస్సార్ 17వ వర్ధంతి.. ఇడుపులపాయలో జగన్, షర్మిల నివాళి



**ముద్ర, ఇడుపులపాయ:** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళులర్పించారు. కుటుంబ సభ్యులతో కలిసి సమాధి వద్ద పుష్పగుచ్ఛం ఉంచి అంజలి ఘటించిన జగన్ .. అనంతరం ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. వైఎస్ విజయమ్మ, వైఎస్ భారతి తదితర కుటుంబ సభ్యులతో పాటు పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఘాట్ వద్ద మహానేతను స్మరించుకున్నారు.

## మైనారిటీ మహిళల స్వయం ఉపాధికి రూ.50 వేల సాయం



ముద్ర, రంగారెడ్డి : మైనారిటీ మహిళల ఆర్థిక సాధికారత, స్వయం ఉపాధికి ప్రభుత్వం అండగా నిలుస్తోందని మంత్రి మహ్మద్ అజహరుద్దీన్ అన్నారు. రంగారెడ్డి జిల్లాలో బుధవారం TGMFC చైర్మన్ మొహమ్మద్ ఒబేదుల్లా కోత్వాల్ తో కలిసి లబ్ధిదారులకు ఆర్థిక సాయం, జీవనోపాధి పరికరాలను పంపిణీ చేశారు.'ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన' కింద 278 మంది మైనారిటీ వితంతు మహిళలకు ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున చెక్కులు అందజేశారు. అలాగే తుర్క కాశా ముస్లిం కమ్యూనిటీకి చెందిన 13 మందికి రూ.60 వేల విలువైన జనరేటర్లు, టూల్ కిట్లు పంపిణీ చేశారు. మహిళలు, యువత ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి దిశగా ఎదగాలని మంత్రి సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి మైనారిటీల సంక్షేమానికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాశ్ గౌడ్, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, అదనపు జిల్లా కలెక్టర్ కిరణ్మయి, IAS, రంగారెడ్డి జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి, TGMFC అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వైఎస్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం: సీఎం రేవంత్ రెడ్డి

**వైఎస్ చివరి కోరిక రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే.. ఆయనకు అదే నిజమైన నివాళి**



**ముద్ర, న్యూఢిల్లీ** : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను నూటికి నూరు శాతం కొనసాగిస్తామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీలో జరిగిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి అవార్డ్స్–2026 కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు.దేశ అభివృద్ధిలో కాంగ్రెస్ ప్రభుత్వాలు కీలక పాత్ర పోషించాయని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నెహ్రూ విద్య, సాగునీటికి ప్రాధాన్యత ఇచ్చారని, ఇందిరాగాంధీ రైతులకు మద్దతు ధర, పేదలకు అసైన్డ్ భూముల పంపిణీ వంటి చర్యలు చేపట్టారని తెలిపారు. సోనియా గాంధీ ఆహార భద్రత చట్టాన్ని తీసుకొచ్చారని, పీడీఎస్ ద్వారా పేదలకు నిత్యావసర సరుకులు అందించే విధానాన్ని కాంగ్రెస్ బలోపేతం చేసిందన్నారు.రైతులకు ఉచిత విద్యుత్‌పై తొలి సంతకం చేసిన ఘనత వైఎస్‌దేనని సీఎం గుర్తుచేశారు. రూ.1,300 కోట్ల విద్యుత్ బకాయిలు రద్దు చేసి, రైతులపై కేసులు ఎత్తివేసి వారి గుండెల్లో వైఎస్ నిలిచిపోయారని అన్నారు. ప్రాణహిత–చేవెళ్ల, కల్వకుర్తి ఎత్తిపోతల, ఎస్ఎల్‌బీసీ వంటి ప్రాజెక్టులను వైఎస్ ప్రారంభించారని, వాటిని పూర్తి చేసి తెలంగాణ సమాజానికి అంకితం చేస్తామని ప్రకటించారు.వైఎస్ చివరి కోరిక రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమేనని రేవంత్ రెడ్డి అన్నారు. ఆ కోరిక నెరవేరకుండానే వైఎస్ మరణించారని గుర్తుచేస్తూ, రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే వైఎస్‌కు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో కాంగ్రెస్ శ్రేణులు ఐక్యంగా పనిచేసి రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలని పిలుపునిచ్చారు.

## వ్యవసాయ రంగానికి వైఎస్సార్, స్వామినాథన్ సేవలు చిరస్మరణీయం

**తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**ముద్ర, హైదరాబాద్ :** రైతుల జీవితాల్లో గుణాత్మక మార్పులు తీసుకొచ్చిన మహనీయులు డాక్టర్ ఎం.ఎస్. స్వామినాథన్, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి అని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కొనియాడారు. న్యూఢిల్లీలో కేవీపీ వైఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైఎస్సార్ వర్ధంతి, అవార్డుల ప్రదానోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.వ్యవసాయ రంగానికి శాస్త్ర, సాంకేతిక ఫలాలను స్వామినాథన్ అందిస్తే.. రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందనే భరోసాను వైఎస్సార్ కల్పించారని భట్టి అన్నారు. హరిత విప్లవంతో దేశాన్ని ఆహార భద్రత వైపు నడిపించడంలో ఇందిరాగాంధీ రాజకీయ దృఢ సంకల్పంతో పాటు స్వామినాథన్ వంటి శాస్త్రవేత్తల కృషి కీలకమని పేర్కొన్నారు.2004లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వైఎస్సార్ రైతులకు ఉచిత విద్యుత్, సాగునీరు, రుణాలతో పాటు వారి కుటుంబాలకు వైద్యం, విద్య అందించి రైతు సంక్షేమాన్ని పాలనలో ప్రధాన భాగంగా మార్చారని గుర్తుచేశారు. అనంతరం వచ్చిన ప్రభుత్వాలు సైతం విస్మరించలేని విధంగా రైతు సంక్షేమానికి ఆయన బాటలు వేశారని ప్రశంసించారు. వైఎస్సార్ నాయకత్వంలో చీఫ్ విప్‌గా పనిచేయడం తన రాజకీయ జీవితంలో అరుదైన అవకాశమని భట్టి గుర్తుచేసుకున్నారు. వైఎస్సార్, కేవీపీ రామచంద్రరావుల సుదీర్ఘ స్నేహం ఆదర్శనీయమని పేర్కొంటూ, వైఎస్సార్ ఆశయాలను కొనసాగించేందుకు కేవీపీ ఫౌండేషన్ స్థాపించి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.

# సన్న వడ్లకు రూ.500 బోనస్.. పొంగులేటి కీలక ప్రకటన

**ముద్ర, హైదరాబాద్ :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన వెయ్యి రోజుల పాలన అత్యంత విజయవంతమైందని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమాలను సమతుల్యం చేస్తూ సుపరిపాలన అందిస్తున్నామని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ సన్న వడ్ల కొనుగోలుపై క్వింటాలుకు రూ.500 బోనస్ అందిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. పంజాబ్‌ను మించి రాష్ట్రంలో వరి దిగుబడి సాధించామని, కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయినప్పటికీ తెలంగాణ రైతాంగం ఈ రికార్డును నెలకొల్పడం గర్వకారణమని కొనియాడారు.

**అప్పుల బారిన పడేసినా భేషజాలకు పోకుండా సంక్షేమం**

గత బిఆర్ఎస్ ప్రభుత్వం రూ.8 లక్షల కోట్లకు పైగా అప్పులు చేసి రాష్ట్రాన్ని తమ నెత్తిన పెట్టిందని మంత్రి ఎద్దేవా చేశారు. అయినా సరే, భేషజాలకు పోకుండా గతంలో ప్రారంభించిన కల్యాణలక్ష్మి , షాదీముబారక్ వంటి పథకాలను నిరంతరాయంగా కొనసాగిస్తున్నామని చెప్పారు. నిలిచిపోయిన రూ.40 వేల కోట్ల పెండింగ్ బిల్లులతో పాటు సర్పంచ్‌లకు సంబంధించిన పాత బాకీలను సైతం తమ ప్రభుత్వమే చెల్లించిందని వివరించారు. తెలంగాణలో టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేసి నిరుద్యోగులకు పారదర్శకంగా ఉద్యోగాలు ఇచ్చామని, ఉద్యోగ నియామకాల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని హామీ ఇచ్చారు.

బిఆర్ఎస్, బిజెపి రెండు పార్టీలూ ఒక్కటేనని, అవి బహిరంగంగా జతకట్టినా ప్రజలు ఆమోదించరని పొంగులేటి వ్యాఖ్యానించారు. ఉపఎన్నికలతో పాటు గ్రామ పంచాయతీ, పట్టణ ప్రాంత ఎన్నికల్లోనూ ప్రజలు కాంగ్రెస్‌కే పట్టంగట్టారని గుర్తుచేశారు. బతుకమ్మ చీరల పంపిణీలో గత ప్రభుత్వం అవినీతికి పాల్పడితే, తమ ప్రభుత్వం



ముఖ్యమంత్రి కానుకగా 'పాలపిట్ట చీరల'ను ఆడబిడ్డలకు అందించిందని, త్వరలోనే 'చిలకపచ్చ చీరల'ను పంపిణీ చేయనున్నామని ప్రకటించారు. ప్రజల రక్షణే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తోందని ఆయన స్పష్టం చేశారు.

## కేటీఆర్‌కు సీడ్ గణేశ్ విగ్రహం అందజేత

**ముద్ర, హైదరాబాద్:** తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సహ వ్యవస్థాపకుడు రాఘవేందర్ సీడ్ గణేశ్ విగ్రహాన్ని అందజేశారు. ఈ ఏడాది వినాయక చవితిని పర్యావరణహితంగా జరుపుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సహజ మట్టితో, విత్తనాలతో తయారైన ఈ విగ్రహాన్ని నిమజ్జనం అనంతరం కుండీలో ఉంచి నీరు పోస్తే మొక్కగా పెరుగుతుందని వివరించారు. పీవోపీ విగ్రహాలు, రసాయన రంగులతో నీటి వనరులు కలుషితమవుతున్న నేపథ్యంలో సీడ్ గణేశ్‌ను ప్రోత్సహించాలని కోరారు. ఇటీవల మెగాస్టార్ చిరంజీవి కూడా సీడ్ గణేశ్ ప్రచారాన్ని ప్రారంభించారు.

## రైతుల సమస్యలపై కేంద్ర మంత్రులకు తుమ్మల వినతులు



**ముద్ర, న్యూఢిల్లీ:** తెలంగాణ వ్యవసాయ రంగ అభివృద్ధి, రైతుల సంక్షేమం, గ్రామీణ గృహ నిర్మాణానికి సంబంధించిన పలు కీలక అంశాలపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర మంత్రులను కలిశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో సమావేశమై రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను వారి దృష్టికి తీసుకెళ్లారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రాంతీయ కొబ్బరి అభివృద్ధి బోర్డు కార్యాలయం ఏర్పాటు చేయాలని తుమ్మల కోరారు. అలాగే ఆయిల్‌పామ్ రైతులకు తాజా పండ్ల గెలలకు క్వింటాల్‌కు రూ.25 వేల కనీస హామీ ధర నిర్ణయించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో ప్రాంతీయ ఆయిల్‌పామ్ పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.పప్పుధాన్యాలు, నూనెగింజల సేకరణ పరిమితిని ప్రస్తుతం ఉన్న 25 శాతం నుంచి 100 శాతానికి పెంచాలని మంత్రి కోరారు. జొన్న, మొక్కజొన్న పంటలను కూడా కేంద్రం సేకరించాలని విజ్ఞప్తి చేశారు. పప్పుధాన్యాల సేకరణకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించగా, జొన్న, మొక్కజొన్న అంశాన్ని సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా PM–RKVY–Per Drop More Crop కింద తెలంగాణకు అదనపు నిధులు కేటాయించాలని, రాష్ట్ర సవరణలను పరిగణనలోకి తీసుకుని సమగ్ర విత్తన చట్టాన్ని త్వరగా అమల్లోకి తీసుకురావాలని తుమ్మల కోరారు.ఇక PMAY–G కింద తెలంగాణకు అదనంగా ఇళ్లు మంజూరు చేయాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను తుమ్మల కోరారు. రఘునాథపాలెం మండలానికి తొలి దశలో 1,300 ఇళ్లు మాత్రమే మంజూరయ్యాయని, అక్కడ పెద్ద సంఖ్యలో పేద, అర్హులైన కుటుంబాలు ఉన్నాయని వివరించారు. దీనిపై కేంద్ర మంత్రులు సానుకూలంగా స్పందించినట్లు తుమ్మల తెలిపారు.

# రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానం



**ముద్ర, హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్–2026కు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. భారత్ ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 7 నుంచి 9 వరకు ఈ సదస్సు జరగనుంది. సమ్మిట్‌లో భాగంగా నిర్వహించనున్న డిఫెన్స్ ఎక్స్‌పో–2026 ను ప్రారంభించాలని సీఎం కోరారు. ఢిల్లీలో రాజ్‌నాథ్ సింగ్‌తో పలువురు ఎంపీలతో కలిసి సీఎం భేటీ అయ్యారు. ఎయిర్‌షో, పారిశ్రామిక ప్రదర్శన, భూ రక్షణ వ్యవస్థల ప్రత్యక్ష ప్రదర్శనతో పాటు ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాలపై ప్రత్యేక సదస్సు నిర్వహించనున్నట్లు వివరించా రు. సూర్యకిరణ్, సారంగ్ ఏరోబాటిక్ బృందాలతో పాటు భారత వైమానిక దళ విమానాలు పాల్గొనేలా సహకరిం చాలని విజ్ఞప్తి చేశారు.హెచ్ఏఎల్, బీఈఎల్, బీడీఎల్, ఎండీఎల్, డీఆర్‌డీవో సంస్థలు ఎక్స్‌పోలో పాల్గొని స్వదేశీ రక్షణ సాంకేతికతను ప్రదర్శించేలా కేంద్రం సహకరించాలని సీఎం కోరారు. విదేశీ రక్షణ ప్రతినిధులు, అంతర్జాతీయ సంస్థలతో సమావేశాలకు కూడా కేంద్ర సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

అదేవిధంగా ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టు కోసం ఇప్పటికే 750 ఎకరాల భూసేకరణ చేపట్టామని, రక్షణ శాఖ కోరిన మేరకు మరో 750 ఎకరాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్రలో DRDL ప్రాజెక్టు కోసం 416.18 ఎకరాలను 33 ఏళ్లకు నామమాత్రపు లీజుతో కేటాయించేందుకు TGIIC అంగీకరించిందని వివరించారు.

కేంద్ర మంత్రి గారితో జరిగిన సమావేశంలో రాష్ట్ర శక్తి శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి గారు, ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్ గారు, డాక్టర్ మల్లు రవి గారు, సురేష్ కుమార్ షెట్కార్ గారు, పోరిక బలరాం నాయక్ గారు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రొటోకాల్) హర్కర వేణుగోపాల్ రావు గారు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు గారు పాల్గొన్నారు.

## సమగ్ర జాతీయ జల భద్రతా విధానం అవసరం: ఉత్తమ్



ముద్ర, న్యూఢిల్లీ : ప్రతి జల సంరక్షణ పనిని సమగ్ర జల భద్రతా ప్రణాళికలో భాగం చేయాలని తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్రాన్ని కోరారు. ప్రతి జల సంరక్షణ ఆస్తికి యూనిక్ ఐడీ, జియో–ట్యాగింగ్, బాధ్యత వహించే సంస్థ, కొలిచే ఫలితాలు ఉండేలా జాతీయ విధానం రూపొందించాలని సూచించారు. న్యూఢిల్లీలో జరిగిన 'జల్ సంచయ్ జన భాగిదారీ' డిపార్ట్ మెంటల్ సమ్మిట్లో ఉత్తమ్ మాట్లాడుతూ.. నీటి భద్రతను కేవలం ఇంజినీరింగ్ లేదా ప్రభుత్వ శాఖ బాధ్యతగా చూడకూడదన్నారు. తాగునీరు, వ్యవసాయం, గ్రామీణ జీవనోపాధి, పట్టణ స్థిరత్వం, పర్యావరణ పరిరక్షణకు నీటి భద్రత కీలకమని పేర్కొన్నారు.

వర్షపు నీటి సంరక్షణను ప్రజా ఉద్యమంగా మార్చాలని పిలుపునిచ్చారు. MGNREGS, PMKSY, CAMPA, వాటర్ షెడ్, రాష్ట్ర పథకాలు, CSR వంటి వివిధ నిధులను సమన్వయం చేయాలని సూచించారు. పనుల విజయాన్ని నిర్మాణాల సంఖ్యతో కాకుండా నీటి నిల్వ సామర్థ్యం, భూగర్భ జలాల రీచార్జ్, నీటి మట్టాల పెరుగుదల, ఏడాది పొడవునా నీటి లభ్యత ఆధారంగా అంచనా వేయాలని అన్నారు.2025లో జల్ సంచయ్ జన భాగిదారీ కార్యక్రమంలో తెలంగాణ ఉత్తమ పనితీరు కనబరిచిన రాష్ట్రంగా గుర్తింపు పొందిందని తెలిపారు. రాష్ట్రంలోని 44,360 చెరువులు, నీటి వనరుల్లో 28,739 చోట్ల పనులు చేపట్టి, 22,428 పనులు పూర్తి చేసినట్లు వెల్లడించారు. 2026–29లో 17.28 లక్షల ఎకరాలకు సాగునీరు కల్పించేందుకు రూ.46,110.35 కోట్ల వ్యయం అంచనా వేసినట్లు చెప్పారు.

చెరువుల గొలుసు వ్యవస్థను పునరుద్ధరించి, ఆక్రమణలు తొలగించి, FTL ప్రాంతాలను రక్షించాలని ఉత్తమ్ కోరారు. పట్టణాల్లో రూఫ్ టాప్ రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ కు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. రిజర్వాయర్లలో పూడికపై ఆందోళన వ్యక్తం చేసిన మంత్రి.. 18 ప్రాజెక్టుల అధ్యయనాల్లో 40.97 టీఎంసీల నిల్వ సామర్థ్యం కోల్పోయినట్లు తెలిపారు. లోయర్ మానేరు, మిడ్ మానేరు, కడెం రిజర్వాయర్లలో డీ–సిల్టేషన్ చేపడుతున్నామని చెప్పారు.PMKSY కింద కేంద్ర ఆర్థిక సహాయం, పర్యావరణ అనుమతుల వేగవంతం, అంతర్రాష్ట్ర జల వివాదాల పరిష్కారంలో సహకారం అందించాలని కేంద్రాన్ని కోరారు. నీటి నిర్వహణలో AI వినియోగాన్ని పెంచాలని సూచించారు. ప్రతి గ్రామం, పట్టణానికి సమగ్ర జల భద్రతా ప్రణాళిక ఉండాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

**ప్రకటన**

## పాస్ పోర్ట్ పోయినది

**విషయం : నేను బోయినీ సంపత్ కుమార్ తండ్రి పేరు బోయినీ మొండయ్య నివాసం ఇంటి పేరు 7-33/1, అంబేద్కర్ నగర్ , నవాబుపేట్ గ్రామం,చిగురుమామిడి మండలం, కరీంనగర్ జిల్లా నివాసిని**

**విషయం ఏమనగా** :– నా యొక్క పాస్ పోర్టు నంబర్ K 6420646 ఈ పాస్ పోర్ట్ తేదీ 29–08–2026 నాడు నవాబుపేట్ నుండి చిగురుమామిడి వెళ్ళే దారిలో నా వద్ద నుండి పోయినది / తప్పిపోయింది. ఎంత వెతకిన పాస్ పోర్టు నాకు దొరకలేదు కావున ఎవరికైనా నా పాస్ పోర్టు దొరికిన యెడల నా చిరునామా లో అందించ వలసినదిగా నా మనవి. లేదా స్థానిక పోలీసు స్టేషన్ లో అయిన ఇవ్వగలరు అని కోరుతున్నాను, ఒక వేళ పాస్ పోర్టు దొరికితే ఇవ్వకుండా దాని నీ ఏదైనా అసాంఘిక కార్యక్రమాలకు ఉపయోగించినట్లు ఐతే చట్ట రీత్యా శిక్షారులు అవుతారని విన్నవిస్తున్నాను.



సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
www.mudranews.in
@mudranews
mudratv
గురువారం 03.09.2026



నా తెలంగాణ కోటి రతనాల వీణ అన్నాడు 'దాశరథి'.. నైజాం పాలనలో 'బండెనక బండి కట్టి'.. పాటలతో ఉద్యమాన్ని రగిలించిన నేల ఇదీ.. తెలంగాణ రక్తంలోనే కవిత్వం ఉంది.. కవులు, కళాకారులకు ఈ నేల పుట్టినిల్లు.. అందుకే మీలోని రచయితను మేల్కొలపండి.. కవితలు, వ్యాసాలు, సంపాదకీయాలు ఏవైనా సరే.. మేం ప్రచురిస్తాం.. మన 'ముద్ర'లో ఎడిటోరియల్ గా మీ భావాలను వ్యక్తీకరించండి..

మీ రచనలు పంపాల్సిన వాట్సాప్ నం.: +91 98496 23744
అలాగే ఈ-మెయిల్ కూడా చేయొచ్చు: mudradaily@gmail.com

### ప్రజాప్రతినిధుల పన్నుల

# మినహాయింపు

## చట్టం ముందు అందరూ సమానులు కారా

చట్టసభల ప్రజాప్రతినిధులు (ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు) ప్రభుత్వ పదవుల్లో ఉన్న ప్రజాసేవకులు ప్రజలకు మార్గదర్శకంగా నిలవాలి. అయితే, మన పన్నుల రాబడితో నడిచే వ్యవస్థలో వారు పొందుతున్న పారితోషికాలు, వర్తింపజేసుకుంటున్న పన్ను మినహాయింపులు చూస్తుంటే "సమానత్వ సూత్రం ప్రజాప్రతినిధులకు వర్తించదా?" అనే తీవ్రమైన సందేహం కలుగుతోంది. తాజాగా 'ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్' బయటపెట్టిన వివరాలు చట్టసభల పారదర్శకతను, సుపరిపాలనా సూత్రాలను తీవ్రంగా ప్రశ్నిస్తున్నాయి.



యం పద్మనాభరెడ్డి
అధ్యక్షులు, ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్

### చట్టం ముందు సమానులేనా?

నెలకు దాదాపు రూ. 2.5 లక్షల నుండి రూ. 3 లక్షల వరకు పొందే సాధారణ ఎమ్మెల్యే లేదా ఎమ్మెల్సీలు ఒక్క రూపాయి కూడా ఆదాయపు పన్ను చెల్లించకపోవడం గమనార్హం. అలాగే, నెలకు రూ. 4.11 లక్షల పారితోషికం పొందే శాసనమండలి ఛైర్మన్ కూడా పన్ను పరిధికి దూరంగానే ఉంటున్నారు.

స్పష్టం చేస్తోంది. ఒక సామాన్య పౌరుడు తన ఆదాయంపై సొంతంగా పన్ను కడుతున్నప్పుడు, వేల సంపాదిస్తున్న మంత్రుల పన్నును ప్రజల సొమ్ముతో కట్టడం రాజ్యాంగ సూత్రాలకే విరుద్ధం. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరప్రదేశ్ వంటి అనేక రాష్ట్రాలు ఈ కాలం చెల్లిన నిబంధనను ఎప్పుడో రద్దు చేసుకున్నాయి. తెలంగాణ వంటి రాష్ట్రాల్లో ఇది ఇప్పటికీ కొనసాగడం విచారకరం.

### విప్‌ల నియామకం – హోదాల దుర్వినియోగం

రాజ్యాంగంలో 'విప్' (Whip) అనే పదవికి ఎటువంటి ప్రత్యేక ప్రాతిపదిక లేదు. కేవలం పార్టీ క్రమశిక్షణ, సభలో హాజరును పర్యవేక్షించేందుకు పార్టీలు నియమించుకునే సాధారణ వ్యవస్థ ఇది. అయితే, అధికార పార్టీ ఆరుగురు విప్‌లను నియమించి, వారికి నెలకు రూ. 4 లక్షల వరకు పారితోషికం కల్పిస్తూ, ఇటీవల జి.ఓ. నం. 1064 ద్వారా ముగ్గురు విప్‌లకు రాష్ట్ర మంత్రుల హోదా కల్పించడం రాజకీయ ప్రయోజనాల కోసం ప్రభుత్వ ఖజానాను దుర్వినియోగం చేయడమే అవుతుంది.

### మార్పు ఎక్కడ మొదలుకావాలి?

పారదర్శకమైన పాలన కావాలని కోరుకునే సమాజం కోసం 'ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్' ప్రతిపాదించిన సూచనలు అత్యంత ప్రాధాన్యమైనవి

**సెక్షన్ 3(4) రద్దు:** మంత్రుల పన్నును ప్రభుత్వమే చెల్లించే నిబంధనను తక్షణమే రద్దు చేయాలి. వారి పన్నును వారే చెల్లించాలి.

**వేతన నిర్మాణం క్రమబద్ధీకరణ:** పన్ను మినహాయింపుల కోసం మూల వేతనాన్ని తక్కువగా చూపే పద్ధతికి స్వస్తి పలికి, పారదర్శకమైన వేతన విధానాన్ని తేవాలి.

**హోదాల వికేంద్రీకరణ నిలిపివేత:** విప్‌లకు మంత్రుల హోదా కల్పించే జీవోలను ఉపసంహరించుకోవాలి.

**పరిమిత నియామకాలు:** ప్రతి రాజకీయ పార్టీకి సభలో ఒక్క విప్‌ను మాత్రమే అనుమతించే నిబంధన తేవాలి.




**దీనికి వారు ఎంచుకున్న మార్గం:** మూల వేతనాన్ని కేవలం రూ. 20 వేల నుండి రూ. 41వేలుగా కాగితాలపై చూపించి, మిగిలిన మొత్తాన్నంతటినీ పన్ను మినహాయింపులు ఉండే భత్యాలుగా విభజించడం. సాధారణ వేతన జీవి తన సంపాదనలో ప్రతి పైసాకీ లెక్క చూపిస్తూ భారీగా పన్నులు చెల్లి స్తుంటే, ప్రజాప్రతినిధులు మాత్రం ఈ రకమైన సాంకేతిక లొసుగులను వాడుకొని పన్ను చెల్లింపు నుండి మినహాయింపు పొందడం ఏ రకమైన న్యాయం?

### ప్రభుత్వ ఖజానాపై పన్ను భారం.. ఆర్టికల్ 14 ఉల్లంఘన కాదా?

మరింత విస్తుగొలిపే అంశం ఏమిటంటే పేమంట్ ఆఫ్ సాలరీస్ యాక్ట్, 1953 (సెక్షన్ 3(4)) ప్రకారం ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఇతర మంత్రుల ఆదాయపు పన్నును ప్రభుత్వ ఖజానా (ప్రజల పన్ను డబ్బు) నుంచే చెల్లిస్తున్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 "చట్టం ముందు అందరూ సమానులే" అని

ప్రజాస్వామ్యంలో పౌరుడికి ఒక న్యాయం, ప్రజాప్రతినిధికి మరో న్యా యం ఉండకూడదు. ప్రజాప్రతినిధులు చట్టాలను తయారు చేసేవారు మాత్రమే కాదు, ఆ చట్టాలకు లోబడి నడుచుకుంటూ సమాజానికి ఆదర్శంగా నిలవాల్సిన బాధ్యత కూడా వారిపైనే ఉంది. తెలంగాణ ప్రభుత్వం ఈ అంశంపై తక్షణమే స్పందించి తగిన సవరణలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.





9908059234

డా.మహమ్మద్ హసన్
అసిస్టెంట్ ప్రొఫెసర్ & పర్సనాలిటీ డెవలప్మెంట్ ఎక్స్‌పర్ట్

# బుద్ధం శరణం గచ్ఛామి



నేను గౌతమ బుద్ధుడి గురించి చదివినప్పుడల్లా ఉద్వేగభరితుడనౌతాను. బుద్ధుడి తల్లి మాయాదేవి తండ్రి శుద్ధోధనుడు నేపాల్ రాజ్యపు యువరాజు శాక్య వంశస్థుడు. జ న్మించగానే తన ఆస్థాన బ్రహ్మణులు సిద్ధా ర్థుడి జన్మనక్షత్రం ప్రకారం ప్రపంచ ప్రసిద్ధిగాంచిన సన్యాసి అవుతాడని, అన్ని బంధా లు వదులుకొని "విరాగి" అవుతాడని తండ్రి శుద్ధోధనుడుకి చెప్తారు. మాటలు విన్న సిద్ధా ర్థుడి తండ్రి ఇంకా కొన్ని ఆంక్షలు పెట్టి రాజ మందిరంలోనే ఉండేలా ఏర్పాట్లు చేస్తాడు. కానీ రోజులు గడుస్తున్న కొద్దీ తండ్రి మన స్సులో బాధ వెంటాడుతూనే ఉంటుంది.

సాంప్రదాయబద్ధంగా సిద్ధార్థుడికి "యశోధర" అనే యువతితో పెళ్ళి జరిపిస్తాడు. కొద్ది రోజులకు "రాహుల్" అనే మగ బిడ్డకు జన్మనిస్తుంది యశోధర. కానీ భౌతిక సుఖాలకు విచలితుడైన సిద్ధార్థుడు ఎప్పుడూ ఏదో ధ్యానంలో ఉన్నట్లుగా ఉండేవాడు. పిల్లవాడు (రాహుల్) సంవత్సరం పూర్తి కాకముందే కొన్ని సందర్భాల్లో బయటికి వెళ్ళినపుడు (తన రథసారధి చెన్నడు) తను చూసిన ముసలి వ్యక్తి, రోగగ్రస్థుడు, బిచ్చగాడు, కాలుతున్న శరీరం మొదలైన వాటి పట్ల విచలితుడై ఆ రోజు రాత్రి మందిరంలో అందరు నిద్రిస్తున్న సమయంలో రాజ మందిరాన్ని వదిలి అడవుల్లోకి వెళ్లిపోతాడు. అలా వెళ్ళిన 6–7 సంవత్సరాల పాటు బోధివృక్షం క్రింద ధ్యానముద్రలో గడిపాడు. అప్పుడే అతడు "బుద్ధుడు" అయ్యాడు (జ్ఞానోదయం కల్గిన తర్వాత).

ఈ క్రమంలో రాజ మందిరాన్ని వదిలివెళ్ళిన తన భర్తను యశోధర అలాగే అతడి తండ్రి శుద్ధోధనుడు ఎన్నో ప్రయత్నాలు చేసి 6–7 సంవత్సరాలుగా ఎంతో మందిని బుద్ధుడి దగ్గరికి పంపిస్తాడు. కానీ వెళ్ళిన వారందరూ బౌద్ధ సన్యాసులుగా మారిపోతారు. తిరిగి అతడి తండ్రి వద్దకు వెళ్ళేవారు కాదు. వారిపై గౌతమ బుద్ధుడి ప్రభావం అలా ఉండేది. బౌద్ధ చరిత్రలో ఇంటి నుండి వెళ్ళిన సంఘటనను "మహాభినిష్క్రమణం" అని, జ్ఞానోదయం కలిగిన తరువాత మొదట తన శిష్యులకు ఉపదేశం ఇవ్వడాన్ని "ధర్మచక్ర పరివర్తనం" అంటారు. ఇలా రోజులు గడుస్తున్న కొద్ది బుద్ధుడి కుమారుడు రాహుల్ రాజ మందిరంలో పెరిగి పెద్దవాడవుతూ ఉంటాడు. కానీ యశోధర మనస్సులో ఒక "వెళితి" ఎప్పుడు ఉండేది. తన భర్త తనను వీడితే వీడాడు కానీ ఒక్కమాట అడిగుంటే బాగుండేదని మనసులో అనుకునేది. ఎలాగంటే క్షత్రియ ధర్మ ప్రకారం రాజులు శత్రు రాజ్యాలపై దండయాత్రలకు వెళ్ళేవారు. ఆ సమయంలో మహారాణుల అనుమతి ఉండేదా (లేదు) ఒకవేళ అలా శత్రుదేశాలపై రాజులు యుద్ధం చేసి గెలవకపోతే వారి రాజ్యం ఇంకొకరికి వశమయ్యేది. అప్పుడు గెలిచిన రాజుకు సామంత రాజుగా ఉండాల్సి వచ్చేది. అది ఏ రాజు ఇష్టపడడు. కానీ అలా కాదు ఇక్కడ యశోధర తన చెలికత్తెతో అంటుంది. 'సిద్ధిహేతుస్వామీ గయే ఏ గౌరవ్కభాత్" ఫర్ చోరి చోరిగయే యహీ బడా వ్యడాత్ సఖి వో ముజ్సేకహ్కర్ జాతే కహెతోక్యా ముజ్కో బాధహిపాతే" అని నేను ఏమైనా వారి మార్గాన్ని ఆపేదాన్నా, ఒక్క మాట చెబితే నేను ఖచ్చితంగా ఒప్పుకునే దానినే కదా అంటూ వాపోతుంది.

ఈ ఘటన పట్ల యశోధర మనస్సులో ఎప్పుడు బాధ ఉండేది. కానీ ఎప్పుడు కూడా పోనిలే ఎలా జరిగితే అలా (Lets go) అవుతుందని ఆమె అనుకోలేదు. ఏ శిష్యులైతే బుద్ధుడిని అతడి కష్టకాలంలో వదిలివెళ్ళారో తనకి జ్ఞానోదయం కలిగిన తరువాత వారికే మొదటి ఉపదేశం చేస్తాడు (ఐదుగురికి కౌండిన్య, అశ్వజిత్, భద్రికుడు, మహానాముడు, వప్పుడు) ఈ క్రమంలో ఆరు సంవత్సరాలు గడుస్తాయి. తన తండ్రి ఎంత మందిని పంపినా వారు కూడా బౌద్ధ సన్యాసులుగా మారిపోవడం శుద్ధోధనుడికి ఇంకా కలిచివేస్తుంది. కానీ తన పుత్రుడు (బుద్ధుడు) మాత్రం తనను కలవడానికి రావటం లేదని అనుకొని చివరగా ఒక వ్యక్తిని ఎన్నుకొని విషయం చెప్తాడు. నాకు తెలుసు నువ్వు కూడా నా కుమారుడిని కలువగానే బౌద్ధం స్వీకరిస్తావని. కానీ ఒకసారి చూడాలనుకుం టున్నాను గుర్తుచెయ్యి చాలు అంటాడు. అతడు వెళ్ళి బుద్ధుడిని కలిసి విషయం చెప్పి బౌద్ధం స్వీకరిస్తాడు. ఈ క్రమంలో తండ్రి కోరిక మేరకు బుద్ధుడు తండ్రి రాజ్యానికి భిక్షువుగా వస్తాడు. (కపిలవస్తు నేపాలు రాజ్యంలో). ఆ రోజు రాత్రి ఒక ధర్మశాలలో అతిథిగా ఉంటాడు. ఆ రాజ్యం అంతటా రాజు శుద్ధోధనుడి కుమారుడు సిద్ధార్థుడు "సన్యాసిగా" ధర్మశాలలో ఉన్నాడని ప్రచారం జరుగుతుంది. అది తన చెవిదాక వచ్చినప్పుడు బుద్ధుడు బదులిస్తూ నేను "రాకుమారుడిగా" రాలేదు. బౌద్ధ సన్యాసిగా వచ్చాను, నా ధర్మం భిక్ష అడగటం ఓ రోజు ఉదయం తన తండ్రి రాజ్యంలో భిక్ష అడగటం చూసిన తండ్రి (శుద్ధోధనుడు) చలించిపోయి బుద్ధుడిని అడుగుతాడు. ఏమిటి నాయన మీరు చెస్తున్నది అని. దానికి బుద్ధుడు నేను కేవలం బౌద్ధ సన్యాసిగా మాత్రమే మిమ్మల్ని దర్శించుకోవడానికి వచ్చాను తప్పా మీతో పాటు ఉండటానికి కాదు అంటాడు.

ఆ మాటలు విన్న బుద్ధుడి తండ్రి తలపట్టుకుంటాడు. ఆ రోజు మధ్యాహ్నం గౌతమ బుద్ధుడు తన తండ్రిని కలుస్తాడు. రాజ భవనంలో అందరి ముందు బౌద్ధ సన్యాసిగా నిలబడతాడు. ఆ ప్రాంగణం అంతా "నిశ్శబ్దం" అవరించి ఉంటుంది. కానీ "యశోధర" బుద్ధుడిని కలువడానికి రాలేదు. ఆమె మనస్సు (Lets go) బుద్ధుడిని కలువడానికి ఒప్పుకోవడం లేదు. ఆమె మనస్సు ఇంకా గాయపడుతూనే ఉంది. కనీసం నన్ను అడగకుండా వదిలివెళ్ళినందుకు (చోరీ చోరీ చుప్కే చుప్కే గయే). అప్పుడు బుద్ధుడు తన తండ్రిని అడుగుతాడు. "యశోధర" ఎక్కడుందని, దానికి తండ్రి శుద్ధోధనుడు రాజమందిరంలో ఉంది. నువ్వే వెళ్ళి స్వయంగా కలువు అంటాడు. అప్పుడు బుద్ధుడు స్వయంగా వెళ్ళి యశోధరను కలువడానికి రాజ మందిరంలోకి వెళ్తాడు. అక్కడ ఆమె గదిలో తన ఒడిలో రాహుల్ను కూర్చోబెట్టుకొని ఉంది. ఇప్పుడు అతని వయసు (6–7 సం॥రాలు). ఇప్పుడు బుద్ధుడు తన భార్య అయిన యశోధరతో ఏమంటాడో ఒకసారి ఆలోచించండి. సారీ (Sorry) నేను చెప్పకుండా వెళ్ళాను నన్ను క్షమించు అంటాడా! లేదు తను "జ్ఞానోదయం" కల్గిన గౌతమ బుద్ధుడు. ఇప్పుడు అతడు వెంటనే 'భవతీ బిక్షాందేహి' అంటాడు. భిక్షం ఇవ్వగలవా తల్లీ అంటూ జోలె పడతాడు. ఈ కాలంలో భార్యలు ఎవరైనా ఈ సంఘటననూ ప్రేమగా స్వీకరిస్తారా ఆలోచించండి (నా అంచనా ప్రకారం) కానీ యశోధర తన ఒడిలో ఆడుకుంటున్న పిల్లవాడిని (రాహుల్) గౌతమ బుద్ధుడికి (తన తండ్రి తెలియని పిల్లవాడికి) అప్పజెప్పింది (త్యాగం) ప్రపంచ చరిత్రలో ఇంత కంటే గొప్ప సంఘటన ఏదీ ఉండదు. యశోధర మనస్సులో అప్పటి వరకు గూడు కట్టుకొని ఉన్న అహం (Ego), అహంకారం అన్నీ పటాపంచలు అయిపోతాయి. మీరు ప్రపంచ శాంతిని కోరుకోవడానికి గొప్ప అడుగులు వేస్తున్నప్పుడు నేనెందుకు ఆటంకం కలిగిస్తాను వెళ్ళండి. (Lets go). నా భర్త చేసే గొప్పకార్యానికి నాకు కూడా సంగతమే కదా, మీ ఆనందాలకు నేనెందుకు పక్కకు జరుగుతాను నాకు భరోసా ఇచ్చి ఉంటే నేను అప్పుడే సంతోషపడే దానిని అంటుంది. ఇంత గొప్ప "వ్యక్తిత్వం" బహుశా ఈ కాలంలో చాలా మందికి ఉండకపోవచ్చు.

(ఈ వ్యాసం రాస్తున్నప్పుడు, చదువుతున్నప్పుడు నాకళ్ళు చెమర్చాయి మరి మీకు?) యశోధర ఉదాత్తమైన వ్యక్తిత్వం నేటికి స్ఫూర్తి దాయకం.) ఈ వ్యాసం ఇటీవలే వచ్చిన "మిమ్మల్ని మీరు తెలుసుకోండి "వ్యక్తిత్వ వికాసం పుస్తకం నుండి

# సెప్టోలెసెంట్ అంటే?

సెప్టోలెసెంట్ అంటే 70 సంవత్సరాలు దాటిన పురుషుడు లేదా మహిళ, కానీ సంప్రదాయ పద్ధతిలో వృద్ధాప్యాన్ని అంగీకరించకుండా, జీవితం పట్ల ఉత్సాహంతో, ప్రత్యేకమైన జీవనశైలిని ఎంచుకునే వ్యక్తి.

వారి లక్షణాలు ఇవి:

1) వారు ఎప్పుడూ చురుకుగా ఉంటారు. ఉద్యోగం చేయవచ్చు, చదువుకోవచ్చు, లేదా తమను ఆలోచింపజేసే, ఉపయోగకరంగా అనిపించే ఏదైనా కొత్త కార్యక్రమాన్ని సృష్టించుకోవచ్చు.
2) "వారికి కనీసం ముగ్గురు మంచి స్నేహితులు ఉంటారు. వారితో కాఫీ, నీరు లేదా వైన్ తాగుతూ తరచూ కలుసుకుంటారు".
3) "వారు విలాసాలకు దూరంగా ప్రయాణిస్తూ కొత్త ప్రదేశాలు, సంస్కృతులను అనుభవిస్తారు. అయితే జీవితంలోని మంచి విషయాలను ఆస్వాదించడం మానరు".
4) "జీవిత భాగస్వామి, పిల్లలు, మనవలు–మనవరాళ్లు మరియు బంధువులతో ప్రేమ, గౌరవం, పరస్పర సహకారంతో కూడిన సంబంధాలను కొనసాగిస్తారు.
5) "వారు ఆశావాదులు, ఉత్సాహవంతులు. ఎప్పుడూ ఒక కొత్త ప్రాజెక్ట్ లేదా లక్ష్యాన్ని మనసులో ఉంచుకొని జీవితంలో నిలిచిపోకుండా ముందుకు సాగుతారు.
6) "ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకుంటారు. అనారోగ్యాలను జీవితంలో భాగంగా స్వీకరిస్తారు. రోజుకు కనీసం 20 నిమిషాలు నడుస్తారు మరియు ఆరోగ్యకరమైన ఆహా రం తీసుకుంటారు.
7) "చిన్న చిన్న విషయాల్లో ఆనందాన్ని వెతుక్కుంటారు. అది పుట్టినరోజు కావచ్చు, ఒక వేడుక కావచ్చు, ఇష్టమైన సీరీస్ కావచ్చు లేదా కొత్త రోజు కావచ్చు. ప్రతి రోజుకు దేవునికి కృతజ్ఞతలు తెలుపుతారు.
8) "రోజంతా తమకు లభించే మంచి విషయాల పట్ల కృతజ్ఞతతో ఉంటారు. ఇతరులకు మేలు చేయడానికి ప్రయత్నిస్తారు".
9) "ప్రతిరోజూ చిరునవ్వుతో ఉంటారు. ఎందుకంటే ఇతరులు గమనించని, మెచ్చుకోని ఎన్నో అందమైన విషయాలను వారు ఆస్వాదిస్తారు.
10) "తమ వద్ద లేని వాటి గురించి బాధపడకుండా, ఉన్న వాటితో సంతోషంగా జీవిస్తారు. అందుకే వారు తమను తాము కోటీశ్వరుల్లా భావిస్తారు.

"నేను మిమ్మల్ని కూడా ఒక "సెప్టోలెసెంట్" గా మారమని ఆహ్వానిస్తున్నాను.

"ఈ రోజుల్లో వృద్ధాప్యాన్ని ఆపడం అసాధ్యం. కానీ వృద్ధాప్యాన్ని హుందాగా, గౌరవప్రదంగా స్వీకరించడం మాత్రం పూర్తిగా మన చేతుల్లోనే ఉంది."



# వాహ్ రే వా డబ్బు!

## నీకు ఎన్ని పేర్లు?

గుడిలో ఇస్తే – (ముడుపు),
స్కూల్లో ఇస్తే – (ఫీజు),
పెళ్లిలో ఇస్తే – (కట్నం),
విడాకులు ఇస్తే – (భరణం)
నువ్వు ఎవరికైనా ఇస్తే – (అప్పు),
కోర్టులో – (జరిమానా),
ప్రభుత్వం తీసుకుంటే – (పన్ను),
రిటైర్ అయ్యాక వస్తే – (పింఛను),
కిడ్నాపర్లకు ఇస్తే – (విమోచన ధనం),
హోటల్లో సేవకు ఇస్తే – (టిప్పు),
బ్యాంకు నుండి తీసుకుంటే – (రుణం),
కష్టపడే వారికి – (జీతం),
కింది ఉద్యోగులకు – (కూలీ),
అక్రమంగా తీసుకుంటే – (లంచం),
మరి ఫ్రీ గా ఇస్తే – (గిఫ్ట్),

నేను డబ్బుని!.
నువ్వు చనిపోయాక...
నీతో నన్ను, పైకి తీసుకెళ్ల లేవు!.
కానీ, నువ్వు బతికి ఉండగా,
నేను నిన్ను చాలా పైకి తీసుకెళ్లగలను!.

నేను డబ్బుని!.
నన్ను ఇష్టపడండి!.
కానీ, ఆ ఇష్టం వల్ల జనాలు మిమ్మల్ని,
అసహ్యించుకునేంత వరకు కాదు!.

నేను డబ్బుని!.
నేను దేవుడిని కాదు,
కానీ, జనాలు నన్ను దేవుడి కంటే,
తక్కువగా చూడరు!..

నేను డబ్బుని!.
నేను ఉప్పు లాంటి వాడిని!.
అవసరం తప్పనిసరి!.
కానీ, అవసరానికి మించితే
జీవితపు రుచే పోతుంది!.

నేను డబ్బుని!.
చరిత్ర'లో లెక్కలేనంత సంపద ఉన్నవారు,
చనిపోయాక, వారి కోసం ఏడ్చేవారు,
ఎవరూ లేని ఉదాహరణలు చాలా ఉన్నాయి!.

నేను డబ్బుని!.
నేనేమీ కాను!. కానీ,
జనాలు నీకు ఎంత గౌరవం ఇస్తారో,
నేనే నిర్ణయిస్తాను!.

నేను డబ్బుని!.
నేను నీ దగ్గర ఉంటే– నీవాడిని!.
నీ దగ్గర లేకపోతే– నీవాడిని కాను!.
కానీ, నేను నీ దగ్గర ఉన్నప్పుడు..
అందరూ నీవారే!.

నేను డబ్బుని!.
నేను కొత్త కొత్త...
బంధుత్వాలను సృష్టిస్తాను!
కానీ, అసలైన...
పాత బంధాలను చెడగొడతాను!.

నేను డబ్బుని!.
నేనే గొడవలకు మూలం!.
అయినా తెలియదు,
అందరూ, నా వెంటే...
పిచ్చిగా పరుగెడతారు?.
ఇది ఒక నిజం!.

మారుతున్న కాలం సార్!.
ఇంతకు ముందు...
"వయసు"లో పెద్దవారికి,
గౌరవం ఉండేది!...
ఇప్పుడు "ఆదాయం"లో పెద్దవారికే...
గౌరవం ఇస్తున్నారు!.
అందుకే అన్నారు,
ఇది కలికాలం మహిమ అని!.

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
గురువారం 03.09.2026
www.mudranews.in | @mudranews



**నాటు గుడ్డు.. ఫారం గుడ్డు:**

రుచి దాణాపైనే ఆధారితం.. గుడ్డు రుచి పోటు రంగుపై కాకుండా కోడికి ఇచ్చే ఆహారంపై ఎక్కువగా ఆధారపడి ఉంటుంది. ప్రత్యేక దాణాతో ఒమేగా-3 వంటి పోషకాలు పెరగవచ్చు.



# వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ నిరసన









**ముద్ర, ఉప్పల్:** ఉప్పల్ నియోజకవర్గంలోని ఉప్పల్ చౌరస్తా లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలన వైఫల్యాలు, అమలు కాని హామీలు, ప్రజలను మోసం చేసిన తీరును నిరసిస్తూ బుధవారం భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై నిరసన కార్యక్రమంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, ప్రజా సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ వైఫల్యాలపై నినాదాలు చేస్తూ తమ నిరసన వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, ప్రజా సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని అన్నారు. కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ పార్టీ మల్కాజ్ గిరి ఇంఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి,మాజీ కార్పొరేటర్లు, మాజీ డివిజన్ అధ్యక్షుడు లు బీ ఆర్ ఎస్ పార్టీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ప్రజలకు రావాల్సిన ప్రతి బాకీ వసూలు చేస్తాం: పైలెట్ రోహిత్‌రెడ్డి

**ముద్ర ప్రతినిధి, తాండూర్:** హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారు హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారు.. ఇక మాటలు వినేది లేదు.. బాకీలు చెల్లించే వరకు పోరాటం ఆగదు అంటూ తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై సమరశంఖం పూరించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడింది. ఆ బాకీని ప్రజలే వసూలు చేసుకోవాలి అంటూ పిలుపునిచ్చారు. బుధవారం తాండూర్‌లో నిర్వహించిన భారీ ర్యాలీతో పట్టణం గులాబీమయంగా మారింది.ముందుగా తాండూర్ బీఆర్ఎస్ క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలు, వాటి అమలులో వైఫల్యాలను పొందుపరిచిన "తాండూర్ చార్జ్‌షీట్"ను, అలాగే ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం పడిన బాకీలను వివరించే "బాకీ కార్డు"ను పైలెట్ రోహిత్‌రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా పైలెట్ రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీల కోసం కొట్లాడాలి. కాంగ్రెస్ ఇచ్చిన హామీల బాకీలు అమలు అయ్యే వరకు ఉద్యమంలా పోరాటం చేయాలి అని పిలుపునిచ్చారు. హామీలు అమలు అయ్యే వరకు ఈ పోరాటం కొనసాగుతుంది. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే తాండూర్ ప్రజలకు న్యాయం జరుగుతుంది అని స్పష్టం చేశారు.

# ఎంపీ నిధులతో యుజిడీ పనులు ప్రారంభం



**ముద్ర ప్రతినిధి, తాండూర్:** మున్సిపల్ ఎన్నికల సమయంలో బిజెపి కౌన్సిలర్లు గెలుపొందిన వార్డుల్లో రూ.10 లక్షలతో అభివృద్ధి పనులు చేయిస్తానని మాట ఇచ్చారు ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు పనులు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని తాండూర్ పట్టణ బిజెపి కౌన్సిలర్లు ఈ సందర్భంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. యుజీడీ పనులు ప్రారంభం కావడంతో తమ వార్డుల్లో ఎన్నో ఏళ్లుగా ఉన్న డ్రైనేజ్ సమస్యకు పరిష్కారం లభించనుందని మౌలిక వసతుల అభివృద్ధికి నిధులు కేటాయించిన ఎంపికి 28వ వార్డు ప్రజలు ధన్యవాదములు తెలియజేశారు. ఇట్టి పనులు ప్రారంభించడానికి విచ్చేసిన తాండూరు ప్రథమ పౌరురాలు మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ల నీరజ బాల్ రెడ్డి గారికి బిజెపి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో 28వ వార్డ్ కౌన్సిలర్ నాగారం మల్లేశం 23వ వార్డు కౌన్సిలర్ అంతారం కిరణ్ కుమార్ 33వ వార్డు కౌన్సిలర్ శ్రీకాంత్ రెడ్డి తాజా మాజీ కౌన్సిలర్లు అంతారం లలిత జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సాహూ శ్రీలత బిజెపి సీనియర్ నాయకులు కృష్ణ ముదిరాజ్ బంటారం భద్రేశ్వర్ పట్టణ ఉపాధ్యక్షులు చిదిరి ప్రకాష్ ప్రహ్లాద్ జాదవ్ పట్టణ ప్రధాన కార్యదర్శి మంతటి రాజు కాలనీ పెద్దలు రమేష్, వివేక్,వంశీకృష్ణ నాగారం జగదీశ్వర్ రూపేష్ కుమార్ పటేల్ విజయ్, ప్రభు కాలనీవాసులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# సీఎం సహాయనిధి పేదలకు వరం

**ముద్ర ప్రతినిధి, తాండూర్:** సీఎంఆర్ఎఫ్ కేవలం ఆర్థిక సహాయం కాదు.. కష్టాల్లో ఉన్న కుటుంబానికి ప్రభుత్వం అందించే భరోసా అని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రులలో చికిత్స పొందిన తాండూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 261 మంది లబ్దిదారులకు దాదాపు రూ.1.50 కోట్ల (రూ. 1,50,00,000/-) విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పంపిణీ చేశారు. తాండూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. "పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందుబాటులోకి రావాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. అనారోగ్యంతో బాధపడే ఏ ఒక్కరూ ఆర్థిక ఇబ్బందులతో చికిత్సకు దూరం కాకూడదు. సీఎంఆర్ ఎఫ్ ద్వారా ప్రతి ఒక్కరినీ ఆదుకుంటాం" అని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎంఆర్ఎఫ్ నిధులను వేగంగా మంజూరు చేస్తున్నామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు.చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ల నీరజ బాల్ రెడ్డి, వైస్ చైర్ పర్సన్ అబ్దుల్ రజాక్, డిసిసి అధ్యక్షులు ధారాసింగ్, పార్టీ పట్టణ అధ్యక్షులు బాతుల నాగరాజ్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# తాండూర్ పట్టణ సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలి

### ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి





**ముద్ర ప్రతినిధి, తాండూర్:** తాండూర్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పట్లోళ్ల నీరజబాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సాధారణ కౌన్సిల్ సమావేశానికి తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా 18 అంశాలతో కూడిన ఎజెండాపై కౌన్సిల్లో సభ్యులు చర్చించారు. కౌన్సిల్ సమావేశం అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ తాండూర్ పట్టణ అభివృద్ధి, తాగునీటి సమస్య, విద్యా, వైద్య రంగాల అభివృద్ధిపై పలు కీలక అంశాలపై మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక కృషితో తాండూర్ పట్టణానికి శాశ్వతంగా తాగునీరు అందించేందుకు రూ.110 కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. తాండూర్ ప్రజలకు తాగునీరు అందించే కాగ్నా తాగునీటి పథకాన్ని అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని విమర్శించారు. ప్రజలకు ఉపయోగపడే కొత్త పథకాలకు మద్దతుగా నిలవాల్సిన ప్రతిపక్షాలు, వాటికి తూట్లు పొడిచే విధంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రయత్నం చేయడం సిగ్గుచేటని అన్నారు. గత 30 సంవత్సరాలుగా కాగ్నా నీరు కొడంగల్ ప్రాంతానికి వెళ్తున్నాయని, ప్రస్తుతం ఉన్న తాగునీటి పథకం మరింత పురోగతి సాధించేలా ప్రభుత్వం ద్వారా అదనపు నిధులను తీసుకువచ్చామని తెలిపారు ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఎక్కడికీ వెళ్లలేదని, తాండూర్‌లోనే నిర్మించి చూపిస్తామని స్పష్టం చేశారు. కొంతమంది ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలతో కుమ్మక్కై ప్రభుత్వ ఆసుపత్రిపై కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. పదేళ్ల పాలనలో ప్రభుత్వ హాస్పిటల్ లో ఐసీయూ యూనిట్ ఏర్పాటు చేయాలేకపోయరు. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేసే కాంట్రాక్టు ఉద్యోగులకు సరైన సమయంలో జీతాలు చెల్లించలేదని వారి ఉద్యోగ భద్రత కూడా చర్యలు తీసుకోలేదని విమర్శించారు. కౌన్సిల్ సమావేశం అంటే ప్రజా సమస్యలపై చర్చించి పరిష్కారాలు కనుగొనే వేదిక కావాలి తప్ప విమర్శలు ప్రతి విమర్శలతో కాలయాపన చేయవద్దని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహార పథకం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో గత ప్రభుత్వం వలె శిలాఫలకాలకే పరిమితం కాకుండా అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. ప్రజా ప్రతినిధులు కౌన్సిల్ సభ్యుల సూచనలు సలహాలు పరిగణలోకి తీసుకుంటూ తాండూర్ పట్టణ అభివృద్ధిని ప్రణాళిక బద్దంగా ముందుకు తీసుకెళ్లాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజల భాగస్వామ్యంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన ఆదర్శవంతమైన తాండూర్ పట్టణాన్ని నిర్మించడమే లక్ష్యంగా ప్రతి కౌన్సిలర్ పని చేయాలని తెలిపారు. సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ల నీరజ బాల్ రెడ్డి, వైస్ చైర్ పర్సన్ అబ్దుల్ రజాక్, తాండూర్ పట్టణ కౌన్సిలర్లు, పట్టణ అధ్యక్షులు మున్సిపల్ కమిషనర్ రాకేష్ రెడ్డి మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధర్మ రక్షణ సభను విజయవంతం చేయండి





**ముద్ర, కుషాయిగూడ:** ఈ నెల 5 న నిర్వహించనున్న ధర్మ రక్షణ సభను విజయవంతం చేయాలని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ నియోజకవర్గ కన్వీనర్ ఏనుగు రాజిరెడ్డి పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 5 న ఉప్పల్ నియోజవర్గ పరిధిలోని మల్లాపూర్ విఎన్ఆర్ గార్డెన్ లో నిర్వహించనున్న ధర్మ రక్షణ సభను విజయవంతం చేసే క్రమంలో కాప్రా సర్కిల్ పరిధిలో గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్లు సభ్యులతో కలిసి సర్వసన్నాహక విజయవంత గోడపత్రాన్ని విడుదల చేశారు. నియోజకవర్గ పరిధిలోని వినాయక నిర్వాహక కమిటీ సభ్యులు, లేదా కాలనీ సంఘాల నిర్వాహకులు భక్తులు యువత పెద్దలు విధిగా హాజరై సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.స్వదేశం స్వధర్మం శ్వాస సంస్కృతి పరిరక్షణకై గణేష్ సేన భాగ్యనగర్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ సభను విజయవంతం చేసే క్రమంలో ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల కన్వీనర్లు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ కు నివాళి



**ముద్ర, కూకట్‌పల్లి :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేపట్టిన అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నేటికీ ప్రజల జీవితాల్లో చెరగని ముద్ర వేశాయని టీపీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ బండి రమేష్ అన్నారు.కూకట్‌పల్లి నియోజకవరం పరిధిలోని కేపీహెచ్‌బీ టెంపుల్ బస్‌స్టాప్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బండి రమేష్ వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యంగా ఆరోగ్యశ్రీ, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతులు మరియు పేద ప్రజల సంక్షేమం కోసం వైఎస్ఆర్ చేపట్టిన అనేక విప్లవాత్మక కార్యక్రమాల ద్వారా ఆయన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలిచి, వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిదని పేర్కొన్నారు.వైఎస్ఆర్ చూపిన ప్రజాసేవా స్ఫూర్తితోనే నేడు రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ 'ప్రజా పాలన'ను కొనసాగిస్తోందని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడంతో పాటు, పేదలు, రైతులు, మహిళలు, యువత మరియు అన్ని వర్గాల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని బండి రమేష్ తెలిపారు. వైఎస్ఆర్ ఆశయాలను, ప్రజాసేవా స్ఫూర్తిని కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కానిస్టేబుల్ పై ఫిర్యాదు

**ముద్ర, హైదరాబాద్ :** తెలంగాణ రక్షణ సేన అధ్యక్షులు కల్వకుంట్ల కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కానిస్టేబుల్ పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ పార్టీ నాయకులు డీజీపీకి ఫిర్యాదు చేశారు. బుధవారం హైదరాబాద్ లోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో అడిషనల్ డీజీ మహేశ్ భగవత్ ను కలిసి ఫిర్యాదు చేశారు. బాధ్యత గల పోలీస్ ఉద్యోగంలో ఉండి మహిళా నాయకురాలిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కానిస్టేబుల్ పై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో పార్టీ నాయకులు నరేందర్ యాదవ్, మనోజా గౌడ్, నరేశ్ ప్రజాపతి, మహేందర్, ఆర్ వీఆర్ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# చిన్నారి డైపర్‌లో రూ.50 లక్షల బంగారం స్మగ్లింగ్

**ముద్ర, ఢిల్లీ :** బంగారం అక్రమ రవాణాకు స్మగ్లర్లు కొత్త ఎత్తుగడలు వేస్తున్నారు. తాజాగా కేరళంలోని ఓ విమానాశ్రయంలో 8 నెలల చిన్నారిని స్మగ్లింగ్‌కు ఉపయోగించుకున్నట్లు డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు గుర్తించారు. శిశువు డైపర్‌లో దాదాపు రూ.50లక్షల విలువైన బంగారాన్ని తరలిస్తుండగా పట్టుకున్నారు.యూఏఈలోని రస్ అల్ ఖైమా విమానాశ్రయం నుంచి మలప్పురం జిల్లాకు చెందిన ఓ వ్యక్తి మంగళవారం రాత్రి కరిపూర్ (కాలికట్) అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగాడు. బంగారం స్మగ్లింగ్ జరుగుతోందని పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన డీఆర్ఐ అధికారులు.. ఎనిమిది నెలల శిశువు, మరో ఇద్దరు చిన్నారులతో వచ్చిన సదరు వ్యక్తిని అడ్డుకున్నారు. తనిఖీ చేయగా శిశువు డైపర్‌లో రూ.50లక్షల విలువైన బంగారంతోపాటు అతడి వద్ద మరింత బంగారం లభించింది. మొత్తం విలువ రూ.కోటి ఉంటుందని అంచనా వేశారు. బంగారం స్మగ్లింగ్ మూలాలను తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్న అధికారులు.. శిశువును ఉపయోగించి గతంలో ఇటువంటి చర్యలకు పాల్పడ్డాడా? అనే కోణంలోనూ దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**ముద్ర, కూకట్‌పల్లి :** జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను కూకట్‌పల్లి నియోజకవర్గంలో జనసైనికులు, అభిమానులు అత్యంత వైభవంగా నిర్వహించారు. కూకట్‌పల్లి జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ జాయినింగ్ కమిటీ సభ్యులు, నియోజకవర్గ పోటీ చేసిన ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమకుమార్ నాయకులు, మున్సిపల్ కార్మికులు, జనశ్రేణుల సమక్షంలో కేక్ కట్ చేసి అధినేతకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సామాజిక బాధ్యతలో భాగంగా మున్సిపల్ కార్మికులకు దుప్పట్లను పంపిణీ చేశారు. అనంతరం గోపాల్ నగర్‌లో 'యూత్ ఫోర్స్' ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ బైక్ ర్యాలీకి ప్రేమ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అక్కడ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, జనసైనికుల నడుమ కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ.. నియోజకవర్గవ్యాప్తంగా రాత్రి నుంచే పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను పండగలా జరుపుకుంటున్నారని హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణలో జనసేన పార్టీ రోజురోజుకూ బలపడుతోందని, పవన్ కళ్యాణ్ పాలనా ఆశయాలు, పార్టీ సిద్ధాంతాలు నచ్చి ఇతర అధికార, ప్రతిపక్ష పార్టీల నుండి పలువురు నాయకులు జనసేన వైపు ఆకర్షితులవుతున్నారని పేర్కొన్నారు.ఈ సేవా కార్యక్రమా పార్టీకి చెందిన ముఖ్య నాయకులు, వీర మహిళలు, పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మొన్న కృష్ణమ్మ.. నేడు గోదావరి..

### చంద్రబాబు జన్మధన్యం



**(ముద్ర డెస్క్)**

ఏపీలో మరో సుందర దృశ్యం ఆవిష్కృతం అయింది. ఉత్తరాంధ్రను సస్యశ్యామలం చేయాలన్న తలంపుతో గోదారమ్మ పరుగులు తీస్తోంది. పోలవరం ఎడమ కాలువ రెగ్యులేటర్ వద్ద గోదావరి జలాలకు సీఎం చంద్రబాబు జలహారతి ఇవ్వడంతో.. ఉరకలేస్తున్న ఉత్సాహంతో గోదావరి జలాలు ఉత్తరాంధ్రను తాకాయి. దీంతో ఉత్తరాంధ్రుల చిరకాల వాంఛ నెరవేరింది. సీఎం చంద్రబాబు బుధవారం అనకాపల్లి జిల్లాలో పర్యటించారు.. పాయకరావుపేట నియోజకవర్గం లో ఈ గోదావరి జలాల ఉత్తరాంధ్ర ప్రవేశానికి శ్రీకారం చుట్టారు. రెండు రోజుల కిందట పశ్చిమ ప్రకాశం జిల్లాలో వెలుగొండ సాగునీటి ప్రాజెక్టును ప్రారంభించి.. కరువు సీమకు కృష్ణా జలాలను పంపించారు. ఇప్పుడు ఉత్తరాంధ్రకు గోదారమ్మ జలాలను తరలించి ప్రజల అభినందనలను అందుకుంటున్నారు.

**పాయకరావుపేట నియోజకవర్గం లో..**

అనకాపల్లి జిల్లాలో పర్యటించారు సీఎం చంద్రబాబు. పాయకరావుపేట నియోజకవర్గంలో పోలవరం ఎడమ కాలువ రెగ్యులేటర్ వద్ద గోదావరి జలాలకు సీఎం చంద్రబాబు జలహారతి ఇచ్చారు. పోలవరం ఎడమ కాలువ రెగ్యులేటర్ ఆన్ చేసి అధికారికంగా ఉత్తరాంధ్రకు నీళ్లు విడుదల చేశారు. అనంతరం పాయకరావుపేట బహిరంగ సభలో సీఎం పాల్గొన్నారు. ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. తన జీవితం లక్ష్యం నెరవేరుతోందని చెప్పారు. ఈ రాష్ట్ర అభివృద్ధికి తాను తలచిన ఒక్కో ప్రాజెక్టు ప్రారంభోత్సవం కావడం చాలా ఆనందంగా ఉందని చెప్పుకొచ్చారు. యాడాదిలోనే అనకాపల్లికి గోదావరి జలాలు అందిస్తామన్న హామీ నెరవేర్చిన విషయాన్ని గుర్తు చేశారు.

**దశాబ్దాల కల..**

ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు అనేవి దశాబ్దాల కల. ఎట్టకేలకు అది నెరవేరింది. ఎడమ కాలువ ద్వారా 2.87 లక్షల ఎకరాలకు సాగునీరు, 5.23 లక్షల మందికి తాగునీరు అందనుంది. పంపా, తాండవ, వరాహ, శారదా నదులపై అక్విడెక్టులు, సైఫన్ల నిర్మాణం పూర్తయింది. పంపానదిపై 30 మీటర్ల లోతులో 312 పైల్స్ తో భారీ అక్విడెక్ట్ నిర్మాణం జరిగింది. తాండవ నదిపై 6 వెంట్లతో 447 మీటర్ల పొడవున అక్విడెక్టులను ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు ఎడమ కాలువ నిర్మాణం కోసం దాదాపు రూ.4192 కోట్లను ఖర్చు చేశారు. అనకాపల్లి జిల్లాలో 1.50 లక్షల ఎకరాల ఆయకట్టుకు.. 110 చెరువులకు నీటి సరఫరా కానుంది. అటువంటి ప్రాజెక్టును ప్రారంభించిన సీఎం చంద్రబాబు తన జన్మ ధన్యమైందని చెప్పారు.

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
గురువారం 3.09.2026
www.mudranews.in | @mudranews


## గుడ్డు: రంగు కాదు.. తాజాదనం ముఖ్యం!

ఆరోగ్యకరమైన గుడ్డు ఎంచుకునేటప్పుడు నాటు లేదా ఫారం అనే దానికంటే తాజాదనం, నాణ్యత, సరైన నిల్వకు ప్రాధాన్యం ఇవ్వడం ఉత్తమం.



## ఖర్గేను కలిసిన నరేందర్ రెడ్డి



**ముద్ర, న్యూఢిల్లీ:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వీఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు 'అల్ఫోర్స్' డా. వి. నరేందర్ రెడ్డి ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి చేపడుతున్న కార్యక్రమాలను ఖర్గే అభినందిస్తూ, అవి కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతున్నాయని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లాలో పార్టీ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలను నరేందర్ రెడ్డి వివరించారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల



**ముద్ర, కరీంనగర్ :** కరీంనగర్ నియోజకవర్గ పరిధిలోని నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను నగరంలోని తన క్యాంపు కార్యాలయం లో నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన 121 మంది లబ్ధిదారులకు రూ.27,46,000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన అందజేశారు.

## బొమ్మకల్ లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**ముద్ర, కరీంనగర్ :** కరీంనగర్ నగరంలోని 5వ డివిజన్ బొమ్మకల్ రోడ్ నెంబర్ 2 లో.. మున్సిపల్ సాధారణ నిధులు 10 లక్షల రూపాయలు వెచ్చించి నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు నేడు మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ స్థానిక మేయర్ కొలగాని శ్రీనివాస్ తో కలిసి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన అతిథులకు.. స్థానిక డివిజన్ కార్పొరేటర్ గాదేరూప శ్రీనివాస్ ఘన స్వాగతం పలికారు. పుష్ప గుచ్చాన్ని అందించి శాలువాతో సత్కరించారు. అనంతరం. అనంతరం కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు పనులను నాణ్యతతో చేపట్టాలని సరితగా దినం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకోవాలని కాంట్రాక్టర్కు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కి చెందిన ప్రజలు పాల్గొన్నారు

## వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా 56వ డివిజన్‌లో అన్నదానం



**ముద్ర, కరీంనగర్ :** కరీంనగర్ నగరంలోని 56వ డివిజన్‌లో దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు నల్ల సురేష్, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు జాగిరి సాగర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాన్ని డీసీసీ కార్పొరేషన్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ ప్రారంభించారు. వైఎస్సార్ ప్రజా సంక్షేమ పథకాలు, సేవలు చిరస్మరణీయమని ఆయన అన్నారు. ప్రజా సేవ ద్వారా వైఎస్సార్‌కు నివాళి అర్పిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు. కాంగ్రెస్ కార్పొరేటర్ పాడిశెట్టి భూమన్న, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్లు రేగొండ సందీప్, మార్కరాజు, కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఆమీర్, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇమ్రాన్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కిమ్ ఫర్హాద్, యూత్ కాంగ్రెస్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ బుర్ర రాహుల్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, డివిజన్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కు ధర్నాలు చేసే నైతిక హక్కు లేదు

**కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**




**ముద్ర, కరీంనగర్:** పదేళ్ల పాలనలో ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్‌కు కాంగ్రెస్ ప్రజాపాలనపై ధర్నాలు చేసే నైతిక హక్కు లేదని సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి విమర్శించారు. ముకరంపురలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని, దీన్ని ఓర్వలేకే బీఆర్ఎస్ నాయకులు ఆందోళనలు చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అధికారిక క్యాంపు కార్యాలయం ముందు కాంగ్రెస్ పేరుతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని వెంటనే తొలగించాలని, లేకపోతే బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో జరిగిన వైఫల్యాలపై ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తామని హెచ్చరించారు. బీఆర్ఎస్ హయాంలో డబుల్ బెడ్రూం ఇళ్లు, దళితులకు మూడు ఎకరాల భూమి వంటి హామీలు ఎందుకు అమలు చేయలేదో ముందుగా ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో పాల్గొంటున్న ఎమ్మెల్యే గంగులే పథకాలు అందడం లేదని మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేటీఆర్ హద్దులు దాటి మాట్లాడటం సరికాదని, పద్ధతి మార్చుకోవాలని నరేందర్ రెడ్డి సూచించారు.కుర్ర పోచయ్య,మామిడి సత్యనారాయణ రెడ్డి, లక్కిరెడ్డి కిరణ్ రెడ్డి,ముక్క భాస్కర్,భారీ,తోట అంజయ్య,షబానా, గుడిపాటి రమణ రెడ్డి,ఫజల్,ఖలీల్,హానీఫ్ తదితరులు పాల్గొన్నారు

# కరీంనగర్‌లో బీఆర్ఎస్ భారీ నిరసన..

### 420 హామీల ఫ్లెక్సీతో హోరెత్తిన తెలంగాణ చౌక్







**ముద్ర, కరీంనగర్ :** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా.. ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలకు అండగా నిలిచేందుకు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు కరీంనగర్ జిల్లా కేంద్రంలో పెద్దఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆధ్వర్యంలో సుమారు ఐదువందల మంది కార్యకర్తలు, ప్రజలతో కలిసి తెలంగాణ చౌక్ వద్ద కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలతో కూడిన భారీ ఫ్లెక్సీని ప్రదర్శిస్తూ వినూత్న రీతిలో నిరసన తెలిపారు.వారం రోజుల పాటు నిర్వహించనున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా తొలిరోజు ప్రభుత్వానికి వ్యతిరేకం గా బీఆర్ఎస్ శ్రేణులు పెద్దపెట్టున నినాదాలు హోరెత్తించాయి. తెలంగాణలో అబద్ధపు హామీలతో ప్రజలకు మాయమాటలు చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని మాజీ మంత్రి గంగుల కమలాకర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. నేడు రాష్ట్రంలో ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో కనీసం ఒక్కటంటే ఒక్కటి కూడా నెరవేర్చలేదని ధ్వజమెత్తారు.

అన్నదాతలను ఆదుకుంటామన్న కాంగ్రెస్ సర్కార్.. రైతు భీమా పథకానికి తూట్లు పొడిచి మోసం చేసిందన్నారు పేదింటి ఆడబిడ్డకు అండగా నిలవాల్సిన 'కల్యాణ లక్ష్మి' పథకాన్ని తుంగలో తొక్కారు. చదువుకునే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక వారి భవిష్యత్తును అగమ్యగోచరంలోకి నెట్టారు రిటైర్డ్ ఉద్యోగులకు రావాల్సిన బెనిఫిట్స్ ఇవ్వకుండా వారికి కష్టాలు మిగిలాయి ఆసరా పెన్షన్ల పెంపుదల జాడ లేదు.

యువతులకు స్కూటీలు ఇస్తామన్న హామీ నీటి మీద రాతలయ్యాయనీ అన్ని రంగాల్లోనూ ఘోరంగా విఫలమైన ఈ ప్రభుత్వాన్ని ఎప్పటికప్పుడు బీఆర్ఎస్ పార్టీ తరుపున ప్రశ్నిస్తూనే ఉంటామని గంగుల స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీల మోసాన్ని రాబోయే అసెంబ్లీ వేదికగా గట్టిగా ఎత్తిచూపుతామన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చే వరకు ప్రజల పక్షాన నిలబడి తీవ్ర పోరాటాలు చేస్తామని సర్కార్‌ను గట్టిగా హెచ్చరించారు. ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వాల్సిన డబ్బులను భాకీ కార్డు రూపంలో ముద్రించి బాటసారులకు వాహనాదారులకు, బస్సులోని ప్రయాణికులకు స్వయంగా ఎమ్మెల్యే అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల తో పాటు మాజీ ఎమ్మెల్సీ నరాదాసు లక్ష్మన రావు, పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరి శంకర్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, పార్టీ మండల శాఖ అధ్యక్షులు పెండ్యాల శ్యాం సుందర్ రెడ్డి, కాసారపు శ్రీనివాస్ గౌడ్, మైనారిటీ నగరశాఖ అధ్యక్షులు మీర్ సౌకత్ అలీ, బారసా కార్పొరేటర్లు మాజీ ప్రజా ప్రతినిధులు, పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## చెస్‌లో అల్ఫోర్స్ విద్యార్థికి అంతర్జాతీయ ఫిడే రేటింగ్




**ముద్ర, కరీంనగర్:** కరీంనగర్: క్రీడలు విద్యార్థుల్లో మానసిక ఉల్లాసాన్ని పెంచడం తో పాటు ఒత్తిడిని తగ్గిస్తాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి అన్నారు. కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ–టెక్నో పాఠశాలలో విద్యార్థి కే. స్నితిక్ రెడ్డికి అంతర్జాతీయ ఫిడే ర్యాపిడ్ రేటింగ్ లభించిన సందర్భంగా అభినందన సభ నిర్వహించారు.చెస్ ద్వారా జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, తార్కిక ఆలోచనా విధానం మెరుగుపడతాయని నరేందర్ రెడ్డి తెలిపారు. విద్యార్థులు క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను పెంపొందించుకోవాలని సూచిం చారు. పాఠశాలలో వివిధ క్రీడల్లో నిపుణుల ఆధ్వర్యంలో శిక్షణ అందిస్తున్నామని చెప్పారు.హైదరాబాద్‌లో జరిగిన అండర్–13 జూనియర్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో 3వ తరగతి విద్యార్థి స్నితిక్ రెడ్డి తొలిసారిగా అంతర్జాతీయ ఫిడే రేటింగ్ సాధించడం అభినందనీయమని ప్రశంసిస్తూ పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వెయ్యి రోజుల విఫల పాలనపై కదం తొక్కిన చొప్పదండి బిఆర్ఎస్ శ్రేణులు

- గంగాధర మండలంలో 420 బూటకపు హామీలను సూచిస్తూ... 420 ఫీట్ల భారీ ఫ్లెక్సీ ప్రదర్శన
- అబద్ధపు హామీలతో వెయ్యి రోజుల పాలన దిగ్విజయంగా పూర్తి చేసుకుంది-సుంకె రవిశంకర్
- మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, బీఆర్ఎస్ సీనియర్ నేత కొత్త జయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన




**ముద్ర, కరీంనగర్ :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వేయి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా, వారి వైఫల్యాలను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ, ఈ 420 అడుగుల భారీ ఫ్లెక్సీల ప్రదర్శనకు పిలుపునిచ్చింది. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 బూటకపు హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆదేశాల మేరకు చొప్పదండి నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ శంకర్, బీఆర్ఎస్ సీనియర్ నేత కొత్త జయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో చొప్పదండి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి గంగాధర మండలం పత్తికుంటపల్లి హనుమాన్ గుడి నుండి మధురనగర్ కరీంనగర్ జగిత్యాల ప్రధాన రహదారి అంబేద్కర్ చౌరస్తా వరకు, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన "420 హామీల మోసాన్ని" ప్రతీకాత్మకంగా సూచిస్తూ 420 అడుగుల పొడవైన భారీ ఫ్లెక్సీలను ప్రదర్శిస్తూ నిరసన ర్యాలీ చేపట్టారు. ప్రభుత్వం ప్రజలకు ఇంకా నెరవేర్చాల్సిన హామీలు, ఇవ్వాల్సిన బాకీల వివరాలతో కూడిన 'బాకీ కార్డుల'ను పంచారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన అంతా అబద్ధాలు, మోసాలతోనే సాగుతోందని... చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను సీఎం రేవంత్ రెడ్డి గాలికి వదిలేశారని అన్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ క్షీణించిందని, అభివృద్ధి శూన్యమని, కేవలం కుంభకోణాలు, అవినీతి పాలన కొనసాగుతోందని విమర్శించారు. మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ప్రతి నెలా రూ2,500 ఇస్తామని చెప్పి మోసం చేశారని గుర్తుచేశారు. దీని ద్వారా ఒక్కో మహిళ దాదాపు రూ.83,300 వరకు కోల్పోయారని చెప్పారు. రూ.500 కే గ్యాస్ సిలిండర్ అందక 80 శాతం కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయని తెలిపారు. రైతు భరోసా కింద ఎకరాకు రూ.15వేలు ఇస్తామన్న హామీని మూడు సీజన్లుగా ఎగ్గొట్టారని, రూ.2 లక్షల రుణమాఫీ పేరుతో సుమారు 22 లక్షల మంది రైతులను నిలువునా దగా చేశారని విమర్శించారు. కౌలు రైతులకు ఇస్తామన్న సాయం మూడేళ్లుగా బకాయి పడిందని, వృద్ధులు, వికలాంగుల పెన్షన్ల పెంపు హామీ కూడా నేటికీ అమలు కాలేదన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ పూర్తిగా అతలాకుతలమైందని, ఫీజు రీయింబర్స్మెంట్ కింద రూ.15వేల కోట్ల బకాయిలు పెట్టి 40 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత బడుల్లో కనీస వసతులు కరువయ్యాయని, నిరుద్యోగులకు యువ వికాసం భరోసా కార్డులు, 2 లక్షల ఉద్యోగాల హామీల ఊసే లేదన్నారు. ఉద్యోగులకు పెండింగ్ డీఏలు, వేలాది కోట్ల రిటైర్మెంట్ బకాయిలు చెల్లించడంలోనూ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తోపాటు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త జయపాల్ రెడ్డి, వీర్ల వెంకటేశ్వరరావు, పన్నియాల భూపతి రెడ్డి, ఏనుగు రవీందర్ రెడ్డి, దూలం బాలగౌడ్, గంగాధర మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మెచినేని నవీన్ రావు, బోయినిపల్లి మండల అధ్యక్షుడు కత్తెర పాక కొండయ్య, చొప్పదండి మండల అధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డం చుక్కా రెడ్డి, మాజీ జడ్పిటిసి మాచర్ల వినయ్, బీఆర్ఎస్ యూత్ నియోజకవర్గ కన్వీనర్ బందారపు అజయ్ కుమార్, మాల్యాల మండల అధ్యక్షుడు జనగం శ్రీనివాస్, రామడుగు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గంట్ల జితేందర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హుజూరాబాద్‌లో బీఆర్ఎస్ భారీ నిరసన



**ముద్ర, హుజూరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం 1,000 రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో హుజూరాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో భారీ నిరసన చేపట్టారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సుమారు 3,000 మంది నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. "420 హామీలు – 420 ఫిట్లు" ఫ్లెక్సీతో ఆందోళన చేపట్టిన బీఆ ర్ఎస్ నేతలు, "కాంగ్రెస్ బాకీ కార్డు"ను ప్రజలకు పంపిణీ చేశారు. ఆరు గ్యారెంటీలు, ఎన్నికల హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని కౌశిక్ రెడ్డి ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, బీఆర్ఎస్ ప్రజల తరపున పోరాటం కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు.జమ్మికుంట మండలం నుంచి దొడ్డె మమత, పోల్సాని మనోహర్ రావు, పోల్సాని తిరుపతి రావు, పమ్మిడి లింగారావు, మాదిరెడ్డి వెంకట్ రెడ్డి, కడవెరుగు మోహన్, పోల్సాని సమ్మారావు, కనపర్తి లింగారావు, మడికొండ సురేందర్ రావు, తోట లక్ష్మణ్, బి. సమ్మారావు, చిల్మల రామస్వామి, చందుపట్ల కృష్ణారెడ్డి, రాచపల్లి రాజయ్య పాల్గొన్నారు. హుజూరాబాద్ మున్సిపాలిటీ నుంచి గందే శ్రీనివాస్, వర్ధినేని రవీందర్ రావు, కొలిపాక శ్రీనివాస్, ప్రతాప తిరుమల్ రెడ్డి, పోరెడ్డి శాంతన్ రెడ్డి, కేసిరెడ్డి లావణ్య నరసింహ రెడ్డి, అపరాజ ముత్యం రాజు, తల్లపల్లి శ్రీనివాస్, ముక్క రమేష్, ములుగు పూర్ణచందర్, ఆర్.కే. రమేష్, బాబా షఫియోద్దీన్ (ఇమ్రాన్), సమ్మారావు బోర్నపల్లి, మెరుగు కొండల్ రెడ్డి, ఎం.డి. అంజదుల్లా ఖాన్ పాల్గొన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీ నుంచి ములుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), తక్కల్లపల్లి రాజేశ్వర్ రావు, ఎం.డి. ముంతాజ్ అలీ (జావేద్), పొదేటి రామస్వామి, పొనగంటి సంపత్, బచ్చు శివశంకర్, పొనగంటి మల్లయ్య, పొనగంటి రాము, బొడ్డుల రవీందర్, జుగురు సదానందం, దయ్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## స్టీరింగ్ రాడ్ విరిగి బావిలోకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు



**ముద్ర, చిగురుమామిడి:** హుస్నాబాద్ నుంచి కరీంనగర్ వెళ్తున్న ఆర్టీసీ బస్సు సుందరగిరి శివారులో ప్రమాదానికి గురైంది. రహదారి పనులు జరుగుతుండగా, బస్సులో సామర్థ్యానికి మించి సుమారు 50 మంది ప్రయాణికులు ఉండటంతో ఒక్కసారిగా కుదుపునకు గురైంది. దీంతో స్టీరింగ్ రాడ్ విరిగి డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో బస్సు రోడ్డు పక్కనున్న వ్యవసాయ బావిలోకి దూసుకెళ్లింది. బస్సు వేగం తక్కువగా ఉండటంతో పెను ప్రమాదం తప్పింది. ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. పోలీసులు, ఆర్టీసీ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
గురువారం 03.09.2026
www.mudranews.in | @mudranews



**నాటు గుడ్డు.. ఫారం గుడ్డు:**

*బ్రౌన్ ఎగ్ ఖరీదు ఎందుకు?* గోధుమ రంగు గుడ్డు ఎక్కువ పోషకాలు కలిగి ఉండటం వల్ల కాదు. వాటిని పెట్టే కోళ్ల నిర్వహణ, ఆహార ఖర్చులు ఎక్కువగా ఉండటం ధరపై ప్రభావం చూపుతాయి.



### కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై..

# బీఆర్ఎస్ నిరసన ప్రదర్శనలు















**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు స్థానిక గాంధీ పార్క్ నుండి బాబు జగ్జీవన్ రాం చౌరస్తా వరకు కాంగ్రెస్ పార్టీ 420 హామీల 420 ఫీట్ల భారీ ఫ్లెక్సీ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, భువనగిరి మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంచార్జ్ పైళ్ల శేఖర్ రెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి లు పాల్గొన్నారు.

**ముద్ర, దేవరకొండ:** కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం దేవరకొండ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరా వడంతో దేవరకొండ పట్టణం గులాబీమయంగా మారింది. ర్యాలీతో పట్టణం దద్దరిల్లింది.దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ భారీ ర్యాలీలో పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆరోపించారు.

**ముద్ర ప్రతినిధి, ఖమ్మం, సెప్టెంబరు 2 :** కాంగ్రెస్ 6 గ్యారెంటీలు వెయ్యి రోజుల విధ్వంస పాలనను నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ఆందోళనలు నిర్వహించారు. ఖమ్మం నగరంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత పువ్వాడ అజయ్ కుమార్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే దగా, మోసానికి నిలువెత్తు రూపమని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలను దారుణంగా వంచించిందని ఆరోపించారు. కాంగ్రెస్ అధి కారంలోకి వస్తే ప్రజలు తీవ్రంగా నష్టపోతారని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ముందే హెచ్చరిం చారని, ఈనాడు అదే నిజమైందని తెలిపారు. ఆరు గ్యారంటీలు, 420 హామీల పేరుతో తెలంగాణ ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకున్న కాంగ్రెస్, అధికారంలోకి వచ్చాక మహిళలు, రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు, ఆర్టీసీ కార్మికులను ఘోరంగా మోసం చేసిందని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి కార్మికులకు భరోసా నింపితే, కాంగ్రెస్ ప్రభుత్వం వారి సమస్యలను పట్టించుకోవడమే మానేసిందన్నారు.

**తల్లాడలో**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మండిపడ్డారు. కాంగ్రెస్ 1000 రోజుల పాలనా వైఫల్యాలను నిరసిస్తూ ఆధ్వర్యంలో బుధవారం తల్లాడలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. నారాయ ణపురం నుండి తల్లాడ రింగ్ సెంటర్ వరకు సాగిన ఈ ర్యాలీలో కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలకు ప్రతీకగా 420 అడుగుల భారీ ఫ్లెక్సీతో నాయకులు, కార్యకర్తలు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా సండ్ర మాట్లాడుతూ 100 రోజుల్లో నెరవేరుస్తామన్న ఆరు గ్యారెంటీలు, 13 డిక్లరేషన్లు 1000 రోజులైనా అమలుకు నోచుకోలేదన్నారు. దివ్యాం గులకు రూ.6 వేల పెన్షన్, కళ్యాణలక్ష్మితో తులం బంగారం, ఉద్యోగుల హామీలను ఏకరువు పెట్టారు. రైతులు యూరియా కోసం నానా అవస్థలు పడుతున్నారని, కల్లూరు, వేంసూరు ప్రాంతాలకు ఇస్తున్నట్లే తల్లాడకూ వెంటనే సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు పోరాటాలు కొనసాగి స్తామని స్పష్టం చేశారు.

**తుంగతుర్తి లో**

**ముద్ర, తుంగతుర్తి:** కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల వైఫల్య పాలనను నిరసిస్తూ తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ భారీ నిరసన ర్యాలీ నిర్వహించింది. మాజీ ఎమ్మెల్యే డా. గాదరి కిశోర్ కుమార్ నేతృత్వంలో జరిగిన ఈ ర్యాలీకి పార్టీ శ్రేణులు భారీగా తరలి వచ్చారు.బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ ప్రభుత్వ ఆసుపత్రి, అంబేద్కర్ చౌరస్తా మీదుగా తెలంగాణ తల్లి విగ్రహం వరకు సాగింది. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలకు గుర్తుగా 420 మీటర్ల భారీ ఫ్లెక్సీని ప్రదర్శిస్తూ, కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేస్తూ వినూత్న రీతిలో నిరసన తెలిపారుఈ భారీ ర్యాలీ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్ పర్సన్ గుజ్జ దీపిక, మున్సిపల్ చైర్మన్ సంకేపల్లి రఘునందన్ రెడ్డి, నాయకులు నేవూరి ధర్మేందర్ రెడ్డి, రచ్చ లక్ష్మీ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్ పర్సన్ గుజ్జ దీపికా యుగంధర్ రావు, రాష్ట్ర నాయకులు నేవూరి ధర్మేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సంకేపల్లి రఘునందన్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీ నరసింహారెడ్డి, తుంగతుర్తి మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## నిత్యావసర ధరలు తగ్గించాలి

### సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ డిమాండ్ ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహనం



**ముద్ర ప్రతినిధి, ఖమ్మం, సెప్టెంబరు 2 :** మోడీ ప్రభుత్వం పెంచిన అధిక ధరలను నిరసిస్తూ సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో బైపాస్ రోడ్డులో నిరసన ప్రదర్శన నిర్వహించి, కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ నిరసన కార్యక్ర మంలో పాల్గొన్న మాస్ లైన్ జిల్ల కార్యదర్శి సీవై పుల్లయ్య మాట్లాడుతూ ఇప్పటికే పెట్రోల్, డీజిల్, వైద్య ఖర్చులు, విద్యుత్ ఛార్జీలు దుస్తుల ధరలు పెరిగి ప్రజలు అల్లాడుతుంటే, నిత్యావసరాల ధరలు కూడా పెంచి సామాన్యులు బతికే పరిస్థితి లేకుండా చేశారని మండి పడ్డారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ వర్గాల ప్రయోజనాల కోసమే పనిచేస్తోందని, అంబానీ, అదానీ వంటి బహుళజాతి కంపెనీల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ ప్రజలపై భారాలు మోపడం వారి అవకాశవాదానికి నిదర్శనమని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను విస్మరించి ప్రజలను వంచించారని, తక్షణమే పెంచిన నిత్యావసర సరుకుల ధరలను తగ్గించకపోతే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జీ రామయ్య, టీయూసీఐ ఖమ్మం ఏరియా కమిటీ కార్యదర్శి కే శ్రీనివాస్, ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ) రాష్ట్ర కార్యదర్శి సీహెచ్ శిరోమణి, సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి టి ఝాన్సీ లక్ష్మి, నగర కార్యదర్శి పి శోభ, నాయకులు డి చంద్, తిరపయ్య, దాసు, నాగరాజు, సైదులు, రవి, ఉపేందర్, టీ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రితో తుమ్మల భేటీ

### పామాయిల్ విస్తరణపై తెలంగాణకు కేంద్ర వ్యవసాయ శాఖ ప్రశంసలు



**ముద్ర ప్రతినిధి, ఖమ్మం, సెప్టెంబరు 2 :** తెలంగాణ రాష్ట్రంలో రైతాంగ సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు న్యూఢిల్లీలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో సమావేశ మయ్యారు. ఈ భేటీలో రాష్ట్రంలో యూరియా, ఇతర ఎరువుల లభ్యత, పామాయిల్ పంటకు మినిమం గ్యారంటీ ధర కల్పించడం, తెలంగాణలో వ్యవసాయ రంగానికి చెందిన వివిధ సంస్థల బలోపేతం వంటి కీలక అంశాలపై మంత్రి తుమ్మల కేంద్ర మంత్రితో సమగ్రంగా చర్చించారు.దేశంలోనే పామాయిల్ సాగు విస్తీర్ణంలో తెలంగాణ రాష్ట్రం ప్రథమ స్థానంలో నిలవడం పట్ల కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సంతృప్తి వ్యక్తం చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ రంగ సమస్యలు, రైతుల అవసరాలపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అందజేసిన వినతుల పట్ల కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు. రాష్ట్రానికి అవస రమైన ఎరువుల సరఫరాతో పాటు పామాయిల్ రైతులకు మద్దతుగా నిలిచేందుకు కేంద్ర ప్రభుత్వం తరపున తగిన సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్టు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు.

## పట్టుదలతో కృషి చేస్తే ఉన్నత స్థాయికి చేరవచ్చు

### జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** విద్యార్థులు తమకు ఆసక్తి ఉన్న రంగాన్ని ఎంచుకుని, పట్టుదలతో కృషి చేస్తే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. బుధవారం భువనగిరి మండలం అనంతారం గ్రామంలోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ రెసిడెన్షియల్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన, భోజనం, పారిశుద్ధ్యం, మౌలిక వసతులను పరిశీలించారు.కలెక్టర్ విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి వారి విద్యాభ్యాసం, భవిష్యత్ లక్ష్యాలు, పరీక్షలకు సిద్ధమవుతున్న విధానం తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు తమలోని ప్రతిభను గుర్తించి క్రీడలు, ఐటీ, సాంకేతికత, కళలు తదితర వివిధ రంగాల్లో రాణించేందుకు కృషి చేయాలని సూచించారు. పదో తరగతి పరీక్షల విషయంలో విద్యార్థులు అనవసరమైన ఒత్తిడికి గురికావద్దని తెలిపారు. పదో తరగతి జీవితంలో ఒక ముఖ్యమైన అడుగు మాత్రమేనని, పరీక్షల్లో ఆశించిన ఫలితం రాకపోయినా జీవితం ఆగిపోదని వారికి అవగాహన కల్పించారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణతో, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. .విద్యార్థులు భవిష్యత్తులో వివిధ కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కు సమర్థవంతంగా సిద్ధమయ్యేందుకు అవసరమైన పుస్తకాలు, స్టడీ మెటీరియల్, ఇతర విద్యా సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. పాఠశాల ఆవరణలోని మరుగుదొడ్లు, తరగతి గదులు, ఇతర మౌలిక వసతులను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు పరిశు భ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, సిబ్బందిపై ఉందని తెలిపారు.మరుగుదొడ్లను ప్రతిరోజూ శుభ్రంగా ఉంచాలని, పరిశుభ్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని ప్రిన్సిపాల్‌కు సూచించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు ప్రతిరోజూ నాణ్యమైన, పౌష్టికాహారంతో కూడిన భోజనం అందిస్తున్నారా లేదా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా అధికారి మాధవి , పాఠశాల ప్రిన్సిపాల్ స్వప్న జెల్ల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఎస్సి కార్పోరేషన్ చైర్మన్ ప్రీతంను పరామర్శించిన జర్నలిస్టులు

**ముద్ర, మోత్కూర్:** తెలంగాణ రాష్ట్ర ఎస్సి కార్పోరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం తల్లి వసంత రాణి ఇటీవల మృతి చెందగా బుధవారం మోత్కూర్ కి చెందిన జర్నలిస్టులు హైదరాబాద్ చెంగిచెర్ల లోని నివాసంలో స్వయంగా కలిసి పరామర్శించారు. అంతకుముందు వసంత రాణి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీనియర్ జర్నలిస్టులు ఎస్ఎన్ చారి, కాయితాల నర్సిరెడ్డి, జిల్లా అక్రిడేషన్ మెంబర్ వెల్మినేటి జహంగీర్, గుంటి అయిలయ్య, ధబ్బేటి సోంబాబు, మాశెట్టి వెంకన్న, గుండు ప్రసాద్, ఆకవరం శ్రీనివాస్ చారి,ముషం శ్రీనివాస్ పాల్గొన్నారు.

## గాదరి కిషోర్ ను విమర్శించే స్థాయి నీకు లేదు

**ముద్ర, మోత్కూర్:** పది సంవత్సరాలు ఎమ్మెల్యే గా పనిచేసిన డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ను విమర్శించే స్థాయి దాచారం గ్రామ సర్పంచి కర్నె జ్యోతి వీరేశం కు లేదని దాచారం గ్రామ మాజీ సర్పంచి అండెం రజిత రాజీ రెడ్డి, కడమంచి వస్తాద్ అన్నారు. బుధవారం దాచారం గ్రామములో వారు విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల ముందు తప్పుడు హామీలు ఇచ్చి సర్పంచిగా గెలిచిన మీరు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చలేదని గ్రామస్తులను, గ్రామ యువతను తప్పుడు మాటలతో ప్రలోభాలకు గురిచేసి గ్రామ సర్పంచిగా గెలిచి గ్రామంలో ఉంటానని ఏ ఒక్కరోజు కూడా గ్రామంలో ఉండకుండా హైదరాబాదులో ఉండే మీరు గ్రామ సర్పంచిగా మీ విధులను సక్రమంగా నిర్వహించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చిల్లర లింగమ్మ వీరయ్య, టిఆర్ఎస్ గ్రామ శాఖ ఉప అధ్యక్షులు మాతంగి మల్లయ్య, కార్యదర్శి భీమన బోయిన చిన్న కొమరయ్య మాజీ వార్డు మెంబెర్ లు దొంతర బోయిన మురళి,మర్రి చంద్రయ్య, బిఆర్ఎస్ మాజీ ఉపాధ్యక్షులు సమ్మెటి చంద్రయ్య, జినుకల యాదగిరి, సూరారం రాజు, ఆకుల అంజయ్య పాల్గొన్నారు

## సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం

**ముద్ర, తుర్కపల్లి:** తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ జేరుపోతుల కరుణాకర్ బుధవారం ప్రారంభించారు. ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ జిట్ట బాలకృష్ణ, వార్డు సభ్యులు పాల హరీష్, గుండ రజిని ప్రభాకర్, నల్ల రాజు, గుంటి రాజు, దానబోయిన నవీన్, కొందరి పావని పరమేష్, దానబోయిన రాణి పోచయ్య, దేవరుప్పుల ఐలయ్య, దేవరుప్పుల మల్లేష్, వీసం రాజయ్య, గొప్ప కొండల్ రెడ్డి, ఒంటి ఉప్పలయ్య, పాల బాల్ శెట్టి, దానబోయిన ఉపేందర్, ఎద్దు నరేష్, ఎరుకల లింగమ్మ, సత్తమ్మ, గొప్ప లక్ష్మి, కనకమ్మ, గ్రామపంచాయతీ కారోబార్ ఎరుకల స్వామి గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు మెగా రక్తదాన శిబిరం

**ముద్ర, మోత్కూరు:** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మోత్కూరు శాఖ టిఎస్ యు టిఎఫ్ ప్రాంతీయ శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని నేడు మోత్కూర్ హెచ్ పి పెట్రోల్ బంక్ పోతాయ గడ్డలో ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయాలని రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ డాక్టర్ జి లక్ష్మీ నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం లక్ష్మీనరసింహారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ రక్తదానం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని రక్తదానం వల్ల ఒకరి జీవితాన్ని నిలబెట్టిన వారమవు తామని అంతేకాకుండా గుండె సంబంధ వ్యాధులు దూరం అవుతాయని అన్నారు. ముఖ్యంగా యువకులు ముందుండాలని కోరారు.టీఎస్ యుటిఎఫ్ మోత్కూరు మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు దర్శనం వెంకన్న, అన్నారం సత్తయ్య పాల్గొన్నారు.





# వైయస్ఆర్‌కు నివాళి



**ముద్ర, బీబీనగర్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి (వైయస్సార్) 17వ వర్ధంతి సందర్భంగా భువనగిరి శాస నసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి బీబీనగర్ మండలం గూడూరు టోల్‌ప్లాజా వద్ద ఉన్న వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వైయస్సార్ ప్రజా సంక్షేమం కోసం చేసిన సేవలను, పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషిని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్మరించు కున్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సురకంటి సతిరెడ్డి, వైస్ చైర్మన్ వాకిటి చంద్రశేఖర్ రెడ్డి. గడ్డం బాల్ రెడ్డి. గూడూరు నిఖిల్ రెడ్డి బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్. గూడూరు సర్పంచ్ బింగి అలివేలు శ్రీనివాస్. జనా సత్య నారాయణ బీబీనగర్ పట్టణ అధ్యక్షుడు టంటం రాఘవేందర్. మాజీ ఎంపీటీసీ లు బండారు ఆగమయ్యగౌడ్.. పంజాల వెంకటేష్ గౌడ్. గడ్డం బాలకృష్ణ గౌడ్.గోలి నరేందర్ రెడ్డి. యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులుబద్దం వాసుదేవ రెడ్డి, యూత్ కాంగ్రెస్ బీబీనగర్ మండల అధ్యక్షులు కొలను నిఖిల్ రెడ్డి. యూత్ కాంగ్రెస్ నాయకులు సోమ శివ.. దేశం విజయ్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

**ముద్ర, మోత్కూర్:** మోత్కూర్ మండల పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాచకొండ బాలరాజు గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు ఎనలేని సేవ చేసిన గొప్ప మహానుభావుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. పట్టణ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, నాయకులు బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి,బద్దం నాగార్జున్ రెడ్డి, గడ్డం సోంనర్సయ్య, లెంకల వేణు, గణగాని నర్సింహా, గడ్డం లక్ష్మయ్య, కందుకూరి మురళి,దాచారం గ్రామశాఖ అధ్యక్షులు సూరారం నవీన్, ఎస్ కే సజీద్, రంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ..**

**ముద్ర ప్రతినిధి, ఖమ్మం:** జిల్లా కాంగ్రెస్ కార్యాలయం (సంజీవరెడ్డి భవన్) లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, కాంగ్రెస్ అర్బన్ అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, ఆర్టీఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న వైఎస్సార్ విగ్రహానికి, చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు సయ్యద్ గౌస్, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొక్క శేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

**పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో..**

ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏదు లాపురం మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్ గృహకల్ప వద్ద, ఖమ్మం రూరల్ మండలం ఎం.వెంకటాయపాలెంలో వైఎస్సార్ విగ్ర హాలకు పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. రాజీవ్ గృహకల్ప ప్రాంతంలో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమాల్లో ఏదు లాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిన అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, కాంగ్రెస్ నాయకులు బానోత్ కిషోర్, తోట వీరభద్రం, యడ్లపల్లి సంతోష్, బానోత్ కిరణ్ కుమార్, స్థానిక కౌన్సిలర్లు, ప్రజాప్ర తినిధులు, కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సమగ్ర సమాచార పత్రిక
# ముద్ర
గురువారం 03.09.2026
www.mudranews.in | @mudranews



**నాటు గుడ్డు.. ఫారం గుడ్డు:**

రంగుతో ఆరోగ్యం మారదు!** నాటు గుడ్డు గోధుమ రంగులో ఉన్నా, ఫారం గుడ్డు తెల్లగా ఉన్నా.. పోషక విలువల్లో పెద్దగా తేడా ఉండదు.



# వెయ్యి రోజులు గడిచినా హామీల అమలేది?

### మెదక్‌లో 420 అడుగుల ఫ్లెక్సీతో బీఆర్ఎస్ నిరసన



**ముద్ర ప్రతినిధి, మెదక్:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయినా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మాదేవేందర్‌రెడ్డి, తీవ్రస్థాయిలో విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆరోపిస్తూ పార్టీ పిలుపు మేరకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మెదక్ పట్టణంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. మెదక్ హెడ్ పోస్టాఫీసు అంబేద్కర్ సర్కిల్ నుంచి రాందాస్ చౌరస్తా వరకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన అమలు కానీ హామీలు 420 అడుగుల పొడవైన ఫ్లెక్సీతో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం రాందాస్ చౌరస్తాలో ధర్నా చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు, వాటి అమలుపై వివరాలతో రూపొందించిన బాకీ కార్డులను ప్రజలకు పంపిణీ చేస్తూ ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రజలకు ఎంత బాకీ ఉందో లెక్కలతో వివరించేందుకే 'బాకీ కార్డులు' పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని హామీ ఇచ్చి.. ఇప్పటివరకు చెల్లించాల్సిన మొత్తాన్ని ప్రభుత్వం బకాయి పెట్టిందని ఆరోపించారు. అధికారంలోకి రాగానే పింఛన్‌ను రూ.2 వేల నుంచి రూ.4 వేలకు పెంచుతామని చెప్పి అమలు చేయలేదన్నారు. కల్యాణలక్ష్మి పథకం కింద తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలోనూ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. వాటిని అమలు చేయడంలో విఫలమైందన్నారు. రైతులకు రైతుబంధు, రైతుబీమా సక్రమంగా అందడం లేదని ఆమె ఆరోపించారు. యూరియా కోసం ఆన్‌లైన్ విధానాల పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. రైతుల కళ్లల్లో కన్నీళ్లు కనిపిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రజలు మళ్లీ కేసీఆర్ నాయకత్వం వైపు చూస్తున్నారని, రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం:మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి అనేక హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డిఆరోపించారు. రైతులకు రుణమాఫీ సక్రమంగా జరగలేదని, రైతుబంధు, రైతుబీమా విషయంలోనూ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని మండిపడ్డారు. అన్ని వర్గాల ప్రజలు మళ్లీ కేసీఆర్ వైపు చూస్తున్నారని, రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు.వెయ్యి రోజుల్లో ప్రజలకు ఒరిగిందేమీ లేదు: కంఠరెడ్డి. తిరుపతిరెడ్డికాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి వెయ్యి రోజులు పూర్తవుతున్నా ప్రజలకు చెప్పుకోదగ్గ మేలు జరగలేదని నియోజకవర్గం ఇంచార్జి కంఠారెడ్డి తిరుపతి రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఏ విధంగా బాకీ పడిందో వివరాలను 'బాకీ కార్డు' రూపంలో ప్రజలకు అందించి వివరిస్తున్నామని తెలిపారు. అమలు చేయని హామీలను నెరవేర్చేలా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని, అవసరమైతే ప్రభుత్వ మెడలు వంచైనా ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా పోరాడతామని అన్నారు. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్లు ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్, బట్టి జగపతి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు ఆకిరెడ్డి కృష్ణ రెడ్డి, గంగా నరేందర్, పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు, కౌన్సిలర్లు జుబేర్ అహ్మద్, దీపక్ కుమార్, సోహెల్, పార్టీ అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, పట్లోరి రాజు, మాజీ ఎంపీపీ పుట్టి విజయలక్ష్మి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, మాజీ కౌన్సిలర్లు, నియోజకవర్గంలోని మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిఆర్ ఇంజనీర్-ఇన్-చీఫ్ గా జగదీశ్వర్



**ముద్ర ప్రతినిధి, మెదక్:** పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీర్–ఇన్–చీఫ్ గా జగదీశ్వర్ కు పూర్తి అదనపు బాధ్యతలు ఇచ్చారు. మెదక్ సర్కిల్ ఎస్ఈగా ఉన్న జగదీశ్వర్ సీఈగా పదోన్నతి పొందారు. తాజాగా ఇంజనీర్–ఇన్–చీఫ్ గా బాధ్యతలు ఇస్తు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ సూచన మేరకు శాఖ పరంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

**ముద్ర, దేవరకొండ:** కొండమల్లేపల్లి రహదారి భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు కొండమల్లేపల్లి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని సిఐ నవీన్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతా చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై అజ్మీర రమేష్ గుడిపల్లి ఎస్ఐ నర్సింహులు ప్రజా ప్రతినిధులు పోలీసు సిబ్బంది, వాహనదారులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల కమిటీని ప్రకటించిన ఎమ్మెల్యే



**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** కాంగ్రెస్ పార్టీ భువనగిరి మండల కమిటీని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి బుధవారం ప్రకటించారు. అధ్యక్షుడుగా ఎల్లంల జంగయ్య, మండల ఉపాధ్యక్షులు గారావి సురేష్ రెడ్డి, ఓరుగంటి ఆంజనేయులు,ప్రధాన కార్యదర్శులుగా విఠల్ వెంకటేష్,మైలారం వెంకటేష్,మచ్చ శ్రీశైలం,చిన్నాబతీని స్వరూప రాణి,కార్యదర్శులుగానల్లగొండ ప్రభాకర్,మాయ రమేష్,శోకం రాజశేఖర్,కళ్లెం పద్మ,బీస కృష్ణ మూర్తి,ఎలకొండ వేణుగోపాల్ రెడ్డి,ఎక్జిక్యూటివ్ మెంబర్ గాగంగాదేవి రవి,మహమ్మద్ గులాం రసూల్,సుర్వి లాస్య,శెట్టి యాదగిరి,గోమారి మహిపాల్ రెడ్డి,సిరికొండ అశోక్, అనేపు గణేష్,భూక్యా సాయిదమ్మా ప్రకటించినారు.

# ఎస్సీ, ఎస్టీ వర్గాల అభ్యున్నతికి చర్యలు తీసుకోవాలి

### కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



**ముద్ర ప్రతినిధి, మెదక్:**జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజల అభ్యున్నతికి అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అధికారులను ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, ఎస్పీ శ్రీనివాసరావు, కమిషన్ సభ్యుడు కే .లక్ష్మీ నారాయణతో కలిసి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, పథకాల అమలు, సంక్షేమం, రూల్ ఆఫ్ రిజర్వేషన్ తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు. వెంకటయ్య మాట్లాడుతూ.. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అందుతున్న పథకాలు, సంక్షేమం, అట్రాసిటీ కేసుల పరిష్కారం గురించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందించే అన్ని పథకాలు అర్హులైన ఎస్సీ, ఎస్టీలకు అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యను అభ్యసిస్తున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల సంఖ్య, అంబేద్కర్ ఓవర్సీస్ పథకం, కులాంతర వివాహాల ఆర్థిక చేయూత, ఇందిరమ్మ ఇండ్లు, జాబ్ కార్డు కలిగిఉన్న ఎస్సీ, ఎస్టీలకు కల్పిస్తున్న పని వివరాలను అధికారుల ద్వారా సమీక్షించారు. ఇప్పటివరకు నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు ఛార్జ్ షీట్ దాఖలు వివరాలు తెలుసుకున్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కింద నమోదయిన కేసుల దర్యాప్తు త్వరితగతిన, పారదర్శకంగా పూర్తి చేయాలని ఆదేశించారు. బాధితులకు నష్ట పరిహారం అందేవిధంగా చూడాలని వివరించారు. ప్రతినెలా చివరి వారంలో మండలాల్లో సివిల్ రైట్స్ డే నిర్వహించాలని పేర్కొన్నారు. సంబంధిత శాఖల అధికారులు అందరూ సమావేశాల్లో పాల్గొని, ప్రజల్లో ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వం అమలుపరుస్తున్న పథకాలు, చట్టాల గురించి అవగాహన కల్పించాలని వివరించారు. ప్రజలకు మానవీయ కోణంలో సేవలు అందించాలని సూచించారు.ఖచ్చితంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించాలని సూచించారు. ఏవైనా అభివృద్ధికి సంబంధించి నిధులు పెండింగ్ ఉంటే రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి విడుదల అయ్యేటట్లు చూస్తానని హామీ ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ ప్రజల అభ్యున్నతితో పాటు, జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా మరింత కృషి చేయాలని తెలిపారు. ఆయా శాఖల అధికారులు అందరికీ అందుబాటులో ఉండి సేవలు అందించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో లోని పారిశుధ్య కార్మికులకు ఎస్బీఐ బ్యాంక్ ఖాతాలు తీయించాలని, దీంతో కార్మికులకు భీమా సౌకర్యం ఉందని తెలిపారు. కలెక్టర్ కు అభినందనకలెక్టర్ ప్రతిమా సింగ్ సేవలను రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అభినందించారు. కలెక్టర్ అందరికీ ఒకే న్యాయం చేస్తారని పేర్కొన్నారు. విద్యార్థులు, ప్రజలకు అందిస్తున్న ఉత్తమ సేవలను కొనియాడారు. ఎస్సీ, ఎస్టీలకు మరింత ఉత్తమ సేవలు అందించాలని సూచించారు. పోలీసులు, ఇతర శాఖల అధికారుల సేవలను అభినందించారు.★కామన్ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం: కలెక్టర్: కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ... ప్రభుత్వం అందిస్తున్న పథకాలను జిల్లాలోని ఎస్సీ, ఎస్టీలకు క్షేత్రస్థాయిలో అందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి పాఠశాల, రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తూ, ప్రతి రోజూ కామన్ మెనూ అమలు చేస్తూ విద్యా బోధన సాగిస్తున్నా మన్నారు. అన్ని విద్యాలయాల్లో ప్రత్యేక అధికారులను నియమించితనిఖీ చేయిస్తూ.. విద్యార్థులతో కలిసి భోజనం చేసేలా చూస్తున్నామన్నారు. ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలో నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల వివరాలు తెలియజేశారు. కేసుల దర్యాప్తు వేగవంతంగా పూర్తి చేస్తున్నట్లు వివరించా రు. వివిధ దశల్లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు న్యాయం కలిగేలా చూస్తామని అన్నారు. కేసుల దర్యాప్తు పారదర్శకంగా చేపడతామని తెలిపారు.సమావేశంలో అదనపు కలెక్టర్ అంబదాసు రాజేశ్వర్, డీఎఫ్ఓ జోజి, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ శ్రీనివాసరావు, హౌసింగ్ పీడీ మాణిక్యం, ఆర్డీఓలు రమాదేవి, బవయ్య, రామకృష్ణలు, డీఎస్పీలు ప్రసన్న కుమార్, నరేందర్, సంక్షేమ అధికారులు సింధు, విజయ లక్ష్మి, నీలిమ, వివిధ సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

# క్యాంప్ ఆఫీస్‌పై బీజేపీ దాడి హేయమైన చర్య

### ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** భువనగిరి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై మంగళవారం బీజేపీ నాయకులు, కార్యకర్తలు దాడికి పాల్పడిన ఘటనను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. బుధవారం క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, "క్యాంప్ ఆఫీస్‌పై దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు. దాడులు, హింసకు పాల్ప డటం ప్రజాస్వామ్య సంస్కృతి కాదని అన్నారు. మారణాయుధాలతో క్యాంప్ కార్యాలయంపై దాడి చేయడం తీవ్రంగా ఖండించాల్సిన విషయమన్నారు. భువనగిరిలో ఇలాంటి దాడుల సంస్కృతి గతంలో ఎన్నడూ లేదన్నారు. ఢిల్లీ నుంచి అమిత్ షా డైరెక్షన్‌లో బండి సంజయ్, బీజేపీ నాయకులు గుండా రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. "ఇన్ని రోజులు సంయమనం పాటించాం మా ఓపికను బలహీనతగా భావించొద్దు. హద్దులు దాటితే ప్రజాస్వామ్య పద్ధతుల్లోనే గట్టిగా సమాధానం చెబుతాం" అని హెచ్చరించారు. ఇటీవల నల్గొండలో మంత్రి ఇంటిపై జరిగిన దాడిని కూడా ప్రస్తావిస్తూ, బీజేపీ హింసాత్మక రాజకీయాలకు స్వస్తి పలకాలని డిమాండ్ చేశారు. ఈరోజు క్యాంప్ కార్యాలయాన్ని గోపంచకంతో శుద్ధి చేశామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హింసకు ఎప్పటికీ తలొగ్గదని స్పష్టం చేశారు. తెలంగాణలో 1000 రోజుల దగా అంటూ బీఆర్ఎస్ మరో కొత్త రాజకీయ నాటకానికి తెరతీసిందని అన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించే అబద్ధాలు, అసత్య ప్రచారాలను మానుకోవాలని సూచించారు. గత ప్రభుత్వ పాలనలో జరిగిన వైఫల్యాలకు బీఆర్ఎస్ సమాధానం చెప్పాలని, ప్రజా సమస్యలపై చర్చించకుండా రాజకీయ నాటకాలు చేయడం సరి కాదన్నారు. కేసీఆర్ ఒక్కరోజు కూడా అసెంబ్లీకి హాజరుకాకుండా ప్రజా సమస్యలకు దూరంగా ఉండటం సరికాదని విమర్శించారు. అబద్ధాలకు అడ్రస్ అంటేనే బీఆర్ఎస్ అని విమర్శించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణిరవికుమార్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తి, పట్టణ కౌన్సిలర్లు, పి ఎ సి ఎస్ చైర్మన్లు, డైరెక్టర్స్,పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, కో–ఆప్షన్ సభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, డీసీసీ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ అనుబంధ విభాగాల నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పకడ్బందీగా పూర్తి చేయాలి



**ముద్ర ప్రతినిధి, మెదక్:** ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో భాగంగా గుర్తించిన అనామలీస్, నాన్–లింక్డ్ కేసులను నిబంధనల ప్రకారం పరిష్కరించి, ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని కలెక్టర్ ప్రతిమా సింగ్ సూచించారు.బుధవారం కలెక్టరేట్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ... ప్రస్తుతం కొనసాగుతున్న క్లెయిమ్స్ అండ్ ఆబ్జెక్షన్స్ ప్రక్రియ, డ్రాఫ్ట్ ఓటరు జాబితా అనంతరం గుర్తించిన కేసులపై సమీక్షించారు.జిల్లాలో మండలాల వారీగా గుర్తించిన అనామలీస్, నాన్–లింక్డ్ కేసులు, జారీ చేసిన నోటీసులు, నోటీసులు అందించిన వారి వివరాలు, పెండింగ్‌లో ఉన్న కేసుల పూర్తి సమాచారాన్ని సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్దేశిత తేదీలో అవసరమైన ఆధారాలతో హాజరయ్యేలా బీఎల్ఓలు అవగాహన కల్పించాలని తెలిపారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఆమోదించబడిన డాక్యుమెంట్లలో ఏదైనా ఒకదాన్ని సమర్పించినప్పుడు, సంబంధిత పత్రాలను పరిశీలించి స్కాన్ చేసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు.ఈ ప్రక్రియ ఉద్దేశం అర్హులైన ఓటర్లను తొలగించడం కాదని, అవసరమైన ఆధారాల ద్వారా వారి వివరాలను ధృవీకరించడమేనని కలెక్టర్ స్పష్టం చేశారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అంబదాస్ రాజేశ్వర్, ఎన్నికల విభాగం అధికారి గఫార్, డిప్యూటీ తహసిల్దార్ రాజేశ్వరి, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ విజ్ఞానంతోనే మోసాలకు చెక్

### పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎస్పీ శ్రీనివాసరావు



**ముద్ర ప్రతినిధి, మెదక్:** సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు సూచించారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా రూపొందించిన సైబర్ భద్రత అవగాహన పోస్టర్‌ను బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆవిష్కరించారు.'వినాయకుడి నుంచి సైబర్ భద్రత పాఠాలు' అనే సందేశంతో రూపొందించిన పోస్టర్‌లో సైబర్ మోసాల పట్ల ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వినూత్నంగా వివరించారు. వినాయకుడి పెద్ద చెవులు ప్రతి విషయాన్ని జాగ్రత్తగా వినాలని, చిన్న కళ్లతో నిశితంగా గమనించాలని, పెద్ద తలతో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని సూచిస్తున్నట్లుగా పోస్టర్‌లో అవగాహన కల్పించారు. అత్యాశ, భయం, తొందరపాటు వంటి భావోద్వేగాలను సైబర్ నేరగాళ్లు తమకు అనుకూలంగా మలుచుకుంటారని, ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని ఎస్పీ సూచించారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే ఆలస్యం చేయకుండా 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని, www.cyber-crime.gov.inలో ఫిర్యాదు చేయాలని ఎస్పీ సూచించారు. మోసం జరిగిన వెంటనే స్పందిస్తే డబ్బును తిరిగి పొందే అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. ప్రజల్లో సైబర్ భద్రతపై అవగాహన పెంపొందించేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఎస్పీ పేర్కొన్నారు. సైబర్ క్రైం డిఎస్పీ అల్లం సుభాష్ చంద్ర బోస్ తదితరులున్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే డా.రోహిత్



**ముద్ర ప్రతినిధి, మెదక్:** పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్ అన్నారు.బుధవారం మెదక్ మండలంలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. అనంతరం సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు నేరుగా అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు ద్వారా నిత్యావసర సరుకులు అందించడంతో పాటు, ఆపద సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అర్హులైన బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు.స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా లబ్ధిదారులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. ఆరోగ్య సమస్యలు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ తహసిల్దార్ లక్ష్మణ్ బాబు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం హవెలి ఘనపూర్ లో కార్డులు పంపిణీ చేశారు.

## మెదక్ సర్కిల్ పిఆర్ ఎస్ఈగా నర్సింలు



**ముద్ర ప్రతినిధి, మెదక్:** మెదక్ సర్కిల్ పంచాయతీరాజ్ సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ (ఎస్ ఈ)గా నర్సింలు బుధవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు పని చేసిన జగదీశ్వర్ ఈఎన్సీగా పదోన్నతి పై వెళ్లడంతో మెదక్ జిల్లా పంచాయతీ ఇంజనీరింగ్ అధికారి(ఈఈ) గా పనిచేస్తున్న నర్సింలుకు ఎస్ఈగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సర్కిల్ పరిధిలోని ఇంజనీర్లు, అధికారులు, సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిశారు.

Printed, Published and owned by Aliminati Indra Reddy Printed at M/s. Kakatiya Printers, 2-24-96/6, Plot No. 26 & 27, L.N. Colony, New IDA, Uppal, Hyderabad500039, Medchal Malkajgiri Dist., Telangana and Published from H.No.7-32/B, Flat No. 202, Sri Sai Heights, Sri Sai Nagar, Street No. 8, Hasbiguda, Medchal Malkajgiri District, Hyderabad 500007, Editor: Y Narender Reddy, RNI. Reg. No. TELTEL/2013/50413. e mail: mudradaily@gmail.com, Cell 9949193555